# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

శుక్రవారం, 21 జూన్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD




## పటాన్‌చెరు ఎమ్మెల్యే ఇంట్లో ఈడీ సోదాలు

### మొత్తం 8 చోట్ల ఒకేసారి తనిఖీలు

- పలు డాక్యుమెంట్లు, హార్డ్ డిస్క్‌ల స్వాధీనం
- క్రషర్లు, మైనింగ్‌లో అక్రమార్జనపై ఫోకస్?

**పటాన్‌చెరు, జూన్ 20:** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నివాసాలు, కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. ఏకకాలంలో బృందాలుగా విడిపోయి పటాన్‌చెరులోని ఆయన నివాసం, పట్టణంలోని శాంతినగర్‌లో ఉండే తమ్ముడు గూడెం మధుసూధన్‌రెడ్డి, నిజాంపేటలో ఉండే అల్లుడి ఇళ్లపై, పటాన్‌చెరు, హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మహిపాల్‌రెడ్డి కార్యాలయాలు, జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో విస్తృతంగా - 2వ పేజీలో

## అన్ని థర్మల్ కేంద్రాల కంటే

# బొగ్గు వినియోగం అధికం

- భద్రాద్రి కరెంటు భారమే!
- యూనిట్ ఉత్పత్తి వ్యయం రూ.6.03
- భూపాలపల్లిలో అది రూ. 4.89 మాత్రమే
- కమిషన్‌కు సమాచారమిచ్చిన జెన్‌కో



**హైదరాబాద్:** భద్రాద్రి థర్మల్ ప్లాంటులో విద్యుదుత్పత్తి వ్యయం భారీగా పెరుగుతోంది. ఈ ప్లాంటు నిర్మాణంపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్.. విద్యుదుత్పత్తి వ్యయం, బొగ్గు వినియోగంపై సమగ్ర వివరాలను సేకరించింది. కమిషన్‌కు తెలంగాణ జెన్‌కో అందించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. దేశంలోని పలు థర్మల్ విద్యుత్కేంద్రాలతో పోలిస్తే భద్రాద్రిలో బొగ్గు వినియోగం, కరెంటు ఉత్పత్తి వ్యయం అధికంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో భద్రాద్రి ప్లాంటులో ఒక యూనిట్ విద్యుదుత్పత్తికి సగటున రూ.6.03 ఖర్చవుతుందని జెన్‌కో అంచనా. కానీ భూపాలపల్లిలోని కాకతీయ థర్మల్ ప్లాంటులో సగటు ఉత్పత్తి వ్యయం రూ.4.89 మాత్రమే. భూపాలపల్లిలో 500, 600 మెగావాట్ల (మొత్తం 1100 మె.వా.) చొప్పున రెండు ప్లాంట్లున్నాయి. వీటిలో గత ఏడాది (2023-24) 822.44 కోట్ల యూనిట్ల విద్యుదుత్పత్తికి 48.14 లక్షల టన్నుల బొగ్గును మండించారు. భద్రాద్రి ప్లాంటు సామర్థ్యం దాదాపు దానికి సమానంగా 1080 మెగావాట్లయినా.. 695.39 కోట్ల యూనిట్ల కరెంటు ఉత్పత్తికే 52.30 లక్షల టన్నుల బొగ్గు వినియోగించారు. కాకతీయ ప్లాంటు కన్నా 20 మెగావాట్లే తక్కువ సామర్థ్యం ఉన్నా.. భద్రాద్రిలో విద్యుదుత్పత్తి మాత్రం 127 కోట్ల యూనిట్లు తగ్గగా.. బొగ్గు మాత్రం 4.16 లక్షల టన్నులు అదనంగా వినియోగమైంది. భద్రాద్రి ప్లాంటులో ఒక యూనిట్ విద్యుదుత్పత్తికి సగటున 750 గ్రాముల బొగ్గును మండించాలి. కాకతీయ ప్లాంటులో 590 గ్రాములే సరిపోతుంది. తెలంగాణలోని అన్ని థర్మల్ విదుత్కేంద్రాల్లో మండించే మొత్తం బొగ్గు లెక్కను తీసుకున్నా సగటున 640 గ్రాముల బొగ్గును మండిస్తుంటే.. భద్రాద్రిలో అంతకన్నా 110 గ్రాములు ఎక్కువగా వినియోగించాల్సి వస్తోంది. దీనివల్లే అక్కడ ఉత్పత్తి వ్యయం యూనిట్‌కు రూ.6.03కి చేరింది. ఇంతకన్నా తక్కువ ధరకే 'భారత ఇంధన ఎక్స్ఛేంజి' (ఐఈఎక్స్)లో కరెంటు లభిస్తోంది. భద్రాద్రి ప్లాంటులో విద్యుదుత్పత్తి వ్యయం అధికంగా ఉండటం వల్ల దాన్ని కొంటున్న 'తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ' (డిస్కం)లపై ఆర్థికభారం భారీగా పడుతోంది.

### నాసిరకం బొగ్గుతో మరింత సమస్య

భద్రాద్రి ప్లాంటుకు నాణ్యత లేని బొగ్గును సరఫరా చేస్తున్నందున పూర్తిస్థాయిలో విద్యుదుత్పత్తి చేయలేకపోతున్నామని తెలంగాణ జెన్‌కో ఇటీవల సింగరేణి సంస్థకు లేఖ రాసింది. ఈ ప్లాంటు పూర్తి సామర్థ్యం 1080 మెగావాట్లలో కనీసం 85 శాతం ఉత్పత్తి జరిగితే సగటు వ్యయం తగ్గి.. రాష్ట్రానికి నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుంది. బొగ్గు నాణ్యత లేనందున ఉత్పత్తి 70 శాతం వరకు మాత్రమే ఉంటోంది. నిర్వహణ ఖర్చులూ భారీగా పెరుగుతున్నాయి. తరచూ బాయిలర్ ట్యూబుల లీకేజీ, ఇతర సాంకేతిక సమస్యలతో పూర్తిస్థాయి విద్యుదుత్పత్తి సాధ్యం కావడం లేదు. ఈ ప్లాంటు ఉన్న మణుగూరు, కొత్తగూడెం ప్రాంతాల్లోని సింగరేణి గనుల్లో ఉత్పత్తవుతున్న బొగ్గులో బూడిద శాతం అధికంగా ఉంటోంది. సుదూర ప్రాంతాల నుంచి నాణ్యమైన బొగ్గు తెప్పించడానికి ఈ ప్లాంటు వరకూ రైలు మార్గం ఇంకా పూర్తికాలేదు. లారీల్లో రప్పించాలంటే రవాణా ఛార్జీలు తోడై.. ఖర్చు ఇంకా పెరిగిపోతుంది. నాణ్యమైన బొగ్గు రాకపోతే ఈ ప్లాంటు మున్ముందు రాష్ట్ర డిస్కంలకు మరింత ఆర్థికభారంగా మారే అవకాశం ఉంది.



## భాగ్యలక్ష్మి దేవాలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తాం: సంజయ్

### తెలంగాణలో.. వచ్చే ఎన్నికల్లో మాదే అధికారం..

**రాష్ట్రంలో 88 స్థానాల్లో గెలుపే లక్ష్యం.. కార్యకర్తలందరికీ నా సెల్యూట్**

**కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి.. కేంద్ర మంత్రులకు సన్మానం**


**హైదరాబాద్, జూన్ 20:** "బీజేపీకి తెలంగాణలో 8 మంది ఎంపీలు.. 8 మంది ఎమ్మెల్యేలున్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో 88 స్థానాల్లో విజయం సాధించి, రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరేయడం ఖాయం" అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం కృషి చేసిన కార్యకర్తలందరికీ సెల్యూట్ అని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 8 మంది ఎంపీలను గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ 'సెల్యూట్ తెలంగాణ' పేరిట గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించాక రాష్ట్రానికి తొలిసారి వచ్చిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని.. ఎంపీలుగా విజయం సాధించిన ఈటల రాజేందర్, డీకే అరుణ, ఎం.రఘునందన్‌రావు, - 2వ పేజీలో



## సీఎం సార్.. మా ఉద్యోగాలు క్రమబద్ధీకరించండి

### ఒప్పంద సహాయ ఆచార్యుల వినతి

**హైదరాబాద్:** "సీఎం సార్.. రాష్ట్రంలోని పన్నెండు విశ్వవిద్యాలయాల్లో పాతికేళ్లకుపైగా కాంట్రాక్టు పద్ధతిలో సహాయ ఆచార్యులుగా పని చేస్తున్నాం.. గత ప్రభుత్వం శాశ్వత పద్ధతిలో సహాయ ఆచార్యుల పోస్టులను భర్తీ చేయకపోవడంతో కష్టాలు రెట్టింపయ్యాయి. మాలో కొందరు పదవీ విరమణకు దగ్గరయ్యారు. శాశ్వత నియామకాలు చేపట్టి మా సమస్యలను పరిష్కరించాలి' అంటూ విశ్వవిద్యాలయాల టీచర్స్ అసోసియేషన్(కాంట్రాక్ట్) ప్రతినిధులు డా.పరశురాం, డా.బాలకోటి, డా.తోకల శ్రీశైలం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం అభ్యర్థించారు. ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లిన వీరు రెగ్యులర్ నియామకాలు చేపట్టకపోవడంతో విశ్వవిద్యాలయాల్లో నెలకొన్న పరిస్థితులు, పడిపోతున్న బోధనా ప్రమాణాలు, వెనక్కి వెళ్తున్న పరిశోధన ప్రాజెక్టుల గురించి వివరించారు. ఇతర రాష్ట్రాల్లో ఒప్పంద సహాయ ఆచార్యులను క్రమబద్ధీకరించారని, తమ సేవలను కూడా గుర్తించాలని అభ్యర్థించారు. క్రమబద్ధీకరించే వరకూ తమకు యూజీసీ ఏడో పీఆర్‌సీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని కోరారు. రేవంత్‌రెడ్డిని తొలిసారి కలుసుకున్నామని, తమ సమస్యలను విన్న ఆయన సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తామంటూ సానుకూలంగా స్పందించారని విశ్వవిద్యాలయాల టీచర్స్ అసోసియేషన్(కాంట్రాక్ట్) ప్రతినిధులు తెలిపారు.




## ఆర్ఆర్ఆర్‌పై త్వరలో త్రైపాక్షిక ఒప్పందం!

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్‌హెచ్ఏఐ మధ్య కుదిరే అవకాశం

**హైదరాబాద్:** ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) వ్యవహారం క్రమంగా కొలిక్కి వస్తోంది. తెలంగాణ అభివృద్ధికి ఈ మార్గం అత్యంత కీలకమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న విషయం తెలిసిందే. మొత్తం 351 కిలోమీటర్ల పొడవున రెండు భాగాలుగా ఈ రహదారిని నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్నేళ్లుగా కసరత్తు చేస్తున్నాయి. దీని నిర్మాణంలో జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) భాగస్వామిగా ఉంది. ఈమేరకు ఈ మూడింటి మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరగాల్సి ఉంది. ఇందుకు సంబంధించిన కసరత్తు మూడేళ్ల నుంచి జరుగుతున్నప్పటికీ తుదిరూపం దాల్చలేదు. తాజాగా ఎన్‌హెచ్ఏఐ అధికారులు ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు అయ్యే వ్యయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సమానంగా భరించాలని గతంలోనే నిర్ణయించాయి. నిర్మాణ వ్యయాన్ని మాత్రం కేంద్రమే పూర్తిగా భరిస్తుంది. ఈ మేరకు రెండు ప్రభుత్వాలూ అప్పట్లోనే అవగాహనకు వచ్చాయి. అయితే, ప్రతిపాదిత రోడ్డు మార్గంలో ఉన్న వివిధ రకాల తీగలు, పైపులైన్లు, విద్యుత్తు స్తంభాలు తదితరాలను తరలించేందుకయ్యే వ్యయం విషయంలో కేంద్రం, మునుపటి రాష్ట్ర ప్రభుత్వాల మధ్య లేఖల యుద్ధం జరిగింది. ఈ ఖర్చులను రాష్ట్రమే భరించాలని కేంద్రం, సాధ్యం కాదని రాష్ట్రం పట్టుదలతో వ్యవహరించాయి. ఫలితంగా ప్రాంతీయ రింగు రోడ్డు నిర్మాణమే ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో 2023 డిసెంబరులో కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టేంత వరకు అంటే... సుమారు ఏడాదికిపైగా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం - 2వ పేజీలో



## అఖిలపక్షంతో ప్రధాని వద్దకు..

# భారాస నేతలూ రావాలి

- వేలం లేకుండానే సింగరేణికి బొగ్గు గనులివ్వాలి
- అప్పట్లో కేసీఆర్ వేలంలో పాల్గొనవద్దన్నారు..
- అనుయాయ కంపెనీలకు కోల్ బ్లాకులు కట్టబెట్టారు..
- వాటిని సింగరేణికే ఇవ్వాలని కేంద్రాన్ని కోరతాం
- ఆ సంస్థను నిండా ముంచింది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


**ఖమ్మం:** గోదావరి పరీవాహకంలోని కోయగూడెం, సత్తుపల్లి బొగ్గు బ్లాకులను సన్నిహిత పారిశ్రామికవేత్తల కంపెనీలకు అప్పగించేందుకు నాటి భారాస ప్రభుత్వం.. బొగ్గు గనుల వేలంలో పాల్గొననీయకుండా సింగరేణిని నిండా ముంచిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆయన గురువారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మం కలెక్టరేట్‌లో విలేకరులతో మాట్లాడారు. 2021లో సింగరేణి సంస్థ బొగ్గు గనుల వేలంలో పాల్గొనేందుకు సుముఖత వ్యక్తం చేసినా.. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డుకున్నారని భట్టి తెలిపారు. ఆ కోల్ బ్లాకులను ఏకపక్ష నిర్ణయంతో తమ అనుయాయులైన అరబిందో గ్రూప్ ఆఫ్ కంపెనీ భాగస్వామి ఆరో కోల్ కంపెనీ, శ్రీ అవంతికా కాంట్రాక్టర్స్ (ప్రతిమా గ్రూప్)లకు అప్పగించారని పేర్కొన్నారు. ఇందుకోసం భాజపా, భారాసలకు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో లబ్ధి చేకూరిందన్నారు. నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులో కార్యకలాపాలు ప్రారంభించనందున ఆ రెండు కంపెనీలకు ఇచ్చిన బొగ్గు గనుల్ని రద్దు చేసి.. వాటిని వేలం లేకుండా - 2వ పేజీలో

# నీట్-2024 లీక్ నిజమే..

**బీహార్ పోలీసులకు విద్యార్థి వాంగ్మూలం..**

**సుప్రీంకు హైకోర్టుల్లో కేసుల బదిలీ..!**

ఎంబీబీఎస్ సహా వైద్య విద్యా కోర్సుల్లో అడ్మిషన్లకు ఏటా నిర్వహిస్తున్న నీట్ యూజీ-2024 పరీక్షలో అక్రమాలపై విద్యార్థులు, విపక్షాలు ఆందోళన చేస్తున్నాయి. తొలుత బీహార్‌లో నీట్-2024 ప్రశ్నపత్రం లీకైనట్లు వచ్చిన వార్తలను కేంద్రం, నీట్ పరీక్ష నిర్వాహక సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) తోసిపుచ్చాయి. కానీ పరీక్ష తేదీకి ముందు రోజే నీట్ పరీక్షా పత్రం తమ చేతికి వచ్చిందని ఇదే కేసులో బీహార్‌లో అరెస్టయిన విద్యార్థులు పోలీసుల విచారణలో అంగీకరించారు. నీట్-2024 లీకేజీ ఆరోపణలపై దర్యాప్తు కోసం బీహార్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకూ సిట్ అధికారులు 14 మందిని అరెస్ట్ చేశారు. వీరిలో ఒక జూనియర్ ఇంజినీర్, ముగ్గురు - 2వ పేజీలో



## కేసీఆర్ సింగరేణిని కాపాడితే.. రేవంతేమో బొంద పెట్టే ప్రయత్నం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణిని తొమ్మిదిన్నరేండ్లు కాపాడితే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి బీజేపీతో కలిసి బొంద పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణి మెడపై కేంద్రం కత్తి పెట్టింది. కేంద్రం పెట్టిన కత్తికి కాంగ్రెస్ సానబెడుతోంది. వేలం పాటను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీ ఒక రక్షణ కవచం, శ్రీరామరక్ష అని కేసీఆర్ - 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
శుక్రవారం, 21 జూన్, 2024

## పటాన్‌చెరు ఎమ్మెల్యే ఇంట్లో ఈడీ సోదాలు

మొదటి పేజీ తరువాయి

తనిఖీలు నిర్వహించారు. మొత్తం ఎనిమిది చోట్ల సోదాలు చేపట్టిన ఈడీ.. పలు కీలక డాక్యుమెంట్లు, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సోదాలు.. రాత్రి తొమ్మిదిన్నర వరకు కొనసాగాయి.

## జయశంకర్ త్యాగాలు మరువలేనివి: కేసీఆర్



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సాధన, భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలిపారు. నేడు జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. "తెలంగాణ కోసం సాగిన చివరి దశ పోరాటంలో, ఉద్యమ రథ సారథిగా నన్ను ముందు నడుపుతూ ప్రొఫెసర్ జయశంకర్ అందించిన ప్రోత్సా హం, ఆయన చేసిన త్యాగాలు జీవితంలో మరువలేనివి. పార్లమెంటరీ ప్రజా స్వామిక వ్యూహాలకు, నా ఉద్యమ కార్యాచరణకు ప్రొఫెసర్ జయశంకర్ ఇచ్చిన సైద్ధాంతిక నైతిక మద్దతు మహోన్నతమైనది. నేటి రాష్ట్ర ప్రభుత్వం అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసిన నాడే మనం వారికి ఘన నివాళి అర్పించినవారమవుతాం" అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## భాగ్యలక్ష్మి దేవాలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తాం: సంజయ్

మొదటి పేజీ తరువాయి

నగేశ్, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలను ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. 8 మంది ఎమ్మెల్యేలను రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి హోదాలో కిషన్‌రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ కార్యకర్తల కృషి, పట్టుదల, దశాబ్దాల పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో 8 మంది ఎంపీలు, మరో 8 మంది ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారని.. నమ్మిన సిద్ధాంతం, దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన నందరాజ్‌గౌడ్, బాలరాజ్‌యాదవ్, పాపయ్యగౌడ్, చంద్రారెడ్డి, జయానంద్, జితేందర్‌రెడ్డి, మైసయ్యగౌడ్ వంటివారికి ఈ విజయాలను అంకితమిస్తున్నట్లు ప్రకటించారు. "కేంద్ర మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన కిషన్‌రెడ్డి, బండిసంజయ్ ఒకప్పుడు సాధారణ కార్యకర్తలే. రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కిషన్‌రెడ్డి వరుసగా రెండోసారి కేంద్ర మంత్రి అయ్యారు. సాధారణ కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించిన బండి సంజయ్ ఢిల్లీలోని జాతీయ పార్టీ కార్యాలయంలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారు. కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర మంత్రి అయ్యారు" అని వివరించారు. పార్టీ ఒంటరిగా ఎదగలేదని, ఐదేళ్ల క్రితం విమర్శలను ఎదుర్కొని.. ఒంటరిగా 4 ఎంపీ స్థానాలను సాధించి, సత్తా చాటిందన్నారు. బండి సంజయ్ నేతృత్వంలో ఉప ఎన్నికలతోపాటు.. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో 48 స్థానాలను సాధించి, బీఆర్‌ఎసకు ప్రత్యామ్నాయంగా ఎదిగిందని గుర్తుచేశారు. కిషన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిదేసి ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు వచ్చాయన్నారు. "రాబోయే ఐదేళ్లు మనకు విషమ పరీక్ష. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు పెద్దపీట వేయాలి. పాత-కొత్త కలయికలతో పార్టీని విస్తరించాలి. బీఆర్‌ఎస్ పనైపోయింది. ఇక కాంగ్రెసను ఎదుర్కొందాం" పిలుపునిచ్చారు.

### కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం

అంతకు ముందు బేగంపేట విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకున్న కిషన్‌రెడ్డి, ఆయన సతీమణి కావ్య, బండి సంజయ్‌కి రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ తదితర ముఖ్యనేతలు ఘనస్వాగతం పలికారు. బేగంపేట విమానాశ్రయం నుంచి నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కిషన్‌రెడ్డి, సంజయ్‌ని గజమాలలతో సత్కరించారు. అనంతరం కిషన్‌రెడ్డి, బండి సంజయ్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అఖిలపక్షంతో ప్రధాని వద్దకు.. భారాస నేతలూ రావాలి

మొదటి పేజీ తరువాయి

సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. క్విడ్ ప్రో కోకు సంబంధించి భారాస నేతలు కేసీఆర్, కేటీఆర్‌లలో ఎవరితోనైనా తాము చర్చకు సిద్ధమని భట్టి సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రయోజనాలు, సింగరేణి పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున శుక్రవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలుస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఆయన సింగరేణికి న్యాయం చేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే.. బొగ్గు గనులను వేలం లేకుండా సింగరేణికి కేటాయించాలని కేంద్రాన్ని కోరామని గుర్తుచేశారు. అవసరమైతే రాష్ట్రం నుంచి అఖిలపక్ష నేతలను తీసుకుని వెళ్లి ప్రధాని మోదీని కలుస్తామని పేర్కొన్నారు. భారాసకు చిత్తశుద్ధి ఉంటే, అఖిలపక్షంతో కలిసి వచ్చి గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని హితవు పలికారు.

### భారాస నేతల వ్యాఖ్యలు హాస్యాస్పదం

పదేళ్ల పాటు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన భారాస ప్రభుత్వం.. సింగరేణినీ విచ్ఛిన్నం చేసిందని భట్టి మండిపడ్డారు. 2032-33 నాటికి 22 బొగ్గు గనులు మూతపడనుండడంతో సింగరేణి కొత్త గనులను సమకూర్చుకోవాల్సిన అనివార్యత ఏర్పడిందని చెప్పారు. దేశాన్ని పాలిస్తున్న భాజపా.. మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్ మెంట్ రెగ్యులేషన్ చట్టం (1957)ను 2017న ఫిబ్రవరి 24న పార్లమెంటులో బిల్లు పెట్టి సవరించిందన్నారు. తద్వారా బొగ్గు గనులను ఏ ప్రభుత్వ రంగ సంస్థకూ కేటాయించటానికి వీల్లేకుండా, వేలం ద్వారా కట్టబెట్టే విధానాన్ని తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. అప్పట్లో ఆ బిల్లుకు భారాస ఎంపీలందరూ మద్దతు పలికారని గుర్తుచేశారు. సింగరేణికి గనులు దక్కకపోవటంలో భారాస పాత్ర కూడా ఉందన్నారు.

**కుట్రలు చేసిందే కేసీఆర్:** 2021 అక్టోబరు 29న వేలంలో పాల్గొనాలని సింగరేణి నిర్ణయించిందని, గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని బొగ్గు గనులను సింగరేణి తీసుకోవద్దంటూ కేసీఆర్ నవంబరు 5న ఆదేశించారని భట్టి తెలిపారు. సింగరేణికి గనులు దక్కకుండా కేసీఆర్ కుట్రలు పన్నారని దుయ్యబట్టారు. తెలంగాణలో బొగ్గు గనులు వద్దని, ఒడిశాలోని బంక్వీ బ్లాక్ బొగ్గు గనుల వేలంలో మాత్రం పాల్గొనాలని కేసీఆర్ అప్పట్లో సూచించారని పేర్కొన్నారు. వేలంలో సింగరేణి పాల్గొనకూడదనుకుంటే.. పక్క రాష్ట్రానికి ఎందుకు పంపించారని ప్రశ్నించారు. పార్లమెంటులో కేంద్రం చట్టం చేయడంలో ముమ్మాటికీ భారాస పాత్ర ఉందని ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు.

### తెలంగాణకు ఊపిరి సింగరేణి: తుమ్మల

తెలంగాణకు జీవగడ్డ, ఊపిరి సింగరేణి అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బొగ్గు గనుల విషయంలో కొత్త చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా నైనీ బొగ్గు గనిని వేలంలో పాల్గొనకుండానే సింగరేణికి అప్పగించారని పేర్కొన్నారు. ఈ పద్ధతిలోనే గోదావరి పరీవాహక ప్రాంతంలోని గనులను సింగరేణికి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం పక్షాన డిమాండ్ చేశారు. సింగరేణి మైనింగ్ చేయలేని ప్రాంతాల్లో గనుల్నే వేలం వేయాలని డిమాండ్ చేశారు.

### మాకు సంబంధం లేదు: ప్రతిమ గ్రూప్

ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో బొగ్గు గనుల కేటాయింపు విషయంలో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రతిమా ఇన్‌ఫ్రా లిమిటెడ్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ పి.అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## టమాట కిలో 100

**ఉల్లిగడ్డ రూ.100కు రెండున్నర కిలోలు**
**బీరకాయ, క్యాప్సికమ్ రూ.80.. పచ్చిమిర్చీ ప్రియమే**
**అకాల వర్షాలతో పంటలు దెబ్బతినడంతో**
**పడిపోయిన దిగుబడి**
**కొత్త పంట వచ్చేదాకా ధరాఘాతం తప్పదు**
**టిఫిన్, మీల్స్ రేట్లపై ప్రభావం..**
**ధరలు పెంచుతున్న హోటళ్లు**



**హైదరాబాద్ సిటీ/ ఎర్రగడ్డ/చార్మినార్, జూన్ 20:** కూకట్‌పల్లికి చెందిన నవనీత్ రావు గురువారం కూరగాయల కోసం సమీపంలోని రైతు బజార్‌కు వెళ్లాడు! టమాటల రేటు తెలుసుకొని షాక్ అయ్యాడు. కిలో రూ.70 అని చెప్పారు! దూరంగా మంచి క్వాలిటీతో కనిపించడంతో అక్కడికి వెళ్లి అడిగితే కిలో రూ.80 అని చెప్పారు! క్యాప్సికమ్, బీరకాయలూ కిలో 80 రూపాయలే! రూ.500 తీసుకొని పది రకాల కూరగాయలు తీసుకుందామని వెళితే చేతిబస్తాలో సగమే వచ్చాయి! అన్నీ అరకిలో, పావుకిలో చొప్పున కొని ఉసూరుమంటూ ఇంటికెళ్లాడు! ఎర్రగడ్డ, మెహదీపట్నం రైతు బజార్లోనూ ఇవే ధరలు! ఉల్లిగడ్డ రూ.100కు రెండున్నర కిలోలు! పచ్చిమిర్చి రూ.60, కాకర రూ.65! సూపర్ మార్కెట్లలో టమాటనైతే రూ.100-110.. పచ్చిమిర్చి అయితే రూ.100-120.. ఉల్లిగడ్డ రూ.50! తాజా బీరకాయలు, క్యాప్సికమ్, పచ్చిమిర్చి, క్యారెట్‌ను సంచీలో వేసుకోవాలని మనసుకు అనిపించినా జేబు సహకరించనంటోంది! హైదరాబాద్‌లో కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. వారం క్రితం కిలో రూ40గా ఉంటే మిగతా కూరగాయలు దాదాపు రూ.40-50లోపే దొరికాయి! వారం క్రితం ధరలతో పోల్చితే రెండున్నర రెట్లు పెరిగాయి. ఎప్పుడూ అగ్వకు దొరికే వంకాయ కూడా రూ.50కి చేరువై బాబోయ్ అనిపిస్తోంది! ఫలితంగా సామాన్య, మధ్య తరగతి ప్రజలు సరిపడా కూరగాయలు కొనలేకపోతున్నారు. కొన్నాళ్లు ఈ కూర 'గాయాల' బెడద తప్పేందుకు అటకమీదుంచిన కొత్త పచ్చళ్ల జాడీలను దించుతున్నారు. కొందరేమో వండటంలోనే జాగ్రత్తపడుతున్నారు. ఉదయం వండిన కూరలతోనే రాత్రి భోజనం కానిచ్చేస్తున్నారు! వారం లోపే కూరగాయల ధరలు ఈ స్థాయిలో ఎందుకు పెరిగినట్లు? అంటే.. ఇటీవల కురిసన అకాల వర్షాల కారణంగా చేలల్లోని కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఫలితంగా దిగుబడి తగ్గిందని, ఆ ప్రభావంతోనే ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.

**ఏపీలోని మదనపల్లి నుంచి నగరానికి వచ్చే టమాటా దిగుమతి 60 శాతం తగ్గిపోయిందని రేట్లు అనివార్యంగా పెరిగాయని మార్కెట్ అధికారులు చెబుతున్నారు. కాగా కూరగాయల ధరల పెరుగుల ప్రభావం హోటళ్లపై పడింది. వివిధ టిఫిన్ రేట్లను రూ.5 చొప్పున.. మీల్స్‌ను రూ.10 పెంచినట్లు తెలుస్తోంది. పానీపూరీ బండీల్లో, రెస్టారెంట్లలో నాన్‌వెజ్ ఫుడ్‌కు అదనంగా ఉల్లి ముక్కలు అడిగితే ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. మళ్లీ కొత్త పంటలు వచ్చేదాకా అంటే.. జూలై చివరి వరకు లేదంటే ఆగస్టు రెండో వారం వరకు కూరగాయల ధరలు ఇదే స్థాయిలో ఉంటాయని చెబుతున్నారు.**

## పాత్రికేయుల భద్రతకు చట్టం తెచ్చేందుకు కృషి

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క




**ఖమ్మం కార్పొరేషన్:** రాష్ట్రంలో పాత్రికేయుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకొచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఐజేయూ అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) రాష్ట్ర మహాసభల ముగింపు సమావేశంలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో రాష్ట్ర పాత్రికేయులకు భావ ప్రకటనా స్వేచ్ఛ లేకుండా పోయిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో అటువంటి సమస్యలు ఉత్పన్నం కాబోవన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి విద్య, వైద్యం, గృహ వసతి కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ఎంత వేగంగా వార్తలు వచ్చినప్పటికీ పత్రికల్లో వచ్చిన వాటినే ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. అందువల్లే పత్రికలు ప్రజల్లో ఉన్నాయన్న విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీని అభినందించారు. సమావేశంలో రాష్ట్ర మీడియా అకాడమీ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, ఐజేయూ నాయకులు దేవులపల్లి అమర్, నరేందర్‌రెడ్డి, సిన్హా, వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కె.విరాహత్‌అలీ, ప్రధాన కార్యదర్శిగా కె.రాంనారాయణ, ఉపాధ్యక్షులుగా జి.మధు, ఫైజల్, బి.సంపత్‌కుమార్, కార్యదర్శులుగా కె.శ్రీకాంత్‌రెడ్డి, జి.మధుగౌడ్, వి.యాదగిరి, కోశాధికారిగా ఎం.వెంకట్‌రెడ్డిలతోపాటు 16 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## ప్రమాణాలతో వైద్య విద్యను అందిస్తున్నాం

### వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రమాణాలతో కూడిన విద్య వైద్యను అందిస్తోందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హైదరాబాద్ రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల శారీరక ఎదుగుదలకు డీవార్మింగ్ టాబ్లెట్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, విద్య, వైద్యానికి కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులకు స్వయంగా డీవార్మింగ్ టాబ్లెట్లను మంత్రులు దామోదర, పొన్నం ప్రభాకర్ వేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 95 లక్షల ఆల్బెండజోల్ మాత్రలను అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19వ సంవత్సరాల వయసు గల పిల్లలకు అందిస్తున్నామన్నారు. గురువారం నుంచి జూన్ 27 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆరోగ్యం కోసం యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలని, మన పూర్వీకులు ఆరోగ్యం కోసం యోగాను వారసత్వంగా అందించారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు దానం నాగేందర్, రాజ్‌భవన్ కార్యదర్శి బుర్రా వెంకటేశం, వాకాటి కరుణ, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, కలెక్టర్ అనుదీప్ దురశెట్టి పాల్గొన్నారు.

## నీట్-2024 లీక్ నిజమే..

మొదటి పేజీ తరువాయి

నీట్ అభ్యర్థులు ఉన్నారు. ఈ నలుగురిలో ఓ నీట్ అభ్యర్థి.. జూనియర్ ఇంజినీర్‌కు మేనల్లుడని తెలుస్తోంది. సదరు నీట్ పరీక్షకు హాజరైన విద్యార్థి పోలీసుల విచారణలో స్పందిస్తూ.. 'రాజస్థాన్ లోని కోటాలో నేను నీట్ కోసం ప్రిపేర్ అవుతున్నా. నాకు మా మామయ్య ఫోన్ చేసి, నీట్ పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేశా.. ఇంటికి రమ్మన్నారు. గత నెల ఐదో తేదీన నీట్ పరీక్ష జరగడానికి ఒక రోజు ముందు అంటే మే నాలుగో తేదీ రాత్రి నా మిత్రులతో కలిసి నా మామయ్య ఇంటికి వెళ్లా.. అక్కడ నాకు నీట్ ప్రశ్నపత్రం, ఆన్సర్ షీట్ ఇచ్చారు. ఆ రాత్రంతా వాటిని కంఠస్థం చేశాం. ఐదో తేదీన పరీక్షా కేంద్రంలో మాకు ఇచ్చిన ప్రశ్నపత్రం.. ముందు రోజు మా మామయ్య ఇచ్చిన పేపర్ ఒక్కటే అని తేలింది' అని చెప్పారు. ఇదే విషయమై రాత పూర్వకంగా రాసివ్వడంతో నీట్ యూజీ 2024 అక్రమాల వ్యవహారం మరింత తీవ్రమైంది. ఇదిలా ఉంటే నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలపై గురువారం మరోమారు విచారించిన సుప్రీంకోర్టు.. దేశవ్యాప్తంగా వివిధ హైకోర్టుల్లో జరుగుతున్న విచారణలపై స్టే విధించింది. ఎన్టీఏ అభ్యర్థన మేరకు అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలని హైకోర్టులను ఆదేశించింది. నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు కోరుతూ దాఖలైన పిటిషన్ మీద జవాబివ్వాలని ఎన్టీఏ, కేంద్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అయినా ఎంబీబీఎస్ తదితర వైద్య కోర్సుల్లో అడ్మిషన్లకు నీట్ కౌన్సెలింగ్ ప్రక్రియను నిలువరించబోమని కూడా స్పష్టం చేసింది. బీహార్‌లో నీట్ పరీక్షా పత్రం లీకేజీ కోసం సంబంధిత ముఠా రూ.32 లక్షలు వసూలు చేసినట్లు తెలుస్తున్నది. అలా లీకైన ప్రశ్నపత్రం అందుకున్న విద్యార్థుల్లో ఒకరికి 720 మార్కులకు 185, మరొకరికి 300, మరో ఇద్దరికి 581, 483 మార్కులు వచ్చాయని తెలుస్తున్నది.

## ఆర్ఆర్ఆర్‌పై త్వరలో త్రైపాక్షిక ఒప్పందం!

మొదటి పేజీ తరువాయి

రాగానే రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి... ఢిల్లీ వెళ్లి కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్‌గడ్కరీని కలిసి యుటిలిటీస్ తరలింపు ఖర్చులను భరించేందుకు సిద్ధమని స్పష్టంచేశారు. దాంతోపాటు సీఎస్ ద్వారా అధికారిక లేఖను సైతం పంపడంతో ఆర్ఆర్ఆర్‌లో కదలిక వచ్చింది.

## కేసీఆర్ సింగరేణిని కాపాడితే.. రేవంతేమో బొంద పెట్టే ప్రయత్నం

మొదటి పేజీ తరువాయి

ఈ 25 ఏండ్లలో ఒక్కసారి కాదు వేల సార్లు చెప్పారు. కానీ ఇవాళ ఏం జరిగింది. కేసీఆర్ 16 పార్లమెంట్ సీట్లు ఇవ్వండి అని మొత్తుకున్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక పాత్రలో ఉంటామని చెప్పారు. 16 ఎంపీలతో ఏం చేస్తారని సీఎం రేవంత్ రెడ్డితో సహా చాలా మంది చాలా మాట్లాడారు. కానీ ఇవాళ ఏపీలో 16 ఎంపీ సీట్లు గెలిచిన తెలుగు దేశం పార్టీ నిర్ణయాత్మక పాత్రలో ఉంది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఆగిపోయింది. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్‌కు చెరో 8 ఎంపీ సీట్లు ఉన్నాయి. ఈ 16 మంది ఎంపీలను గెలిపిస్తే ఇవాళ హైదరాబాద్‌లో బొగ్గు గనులను వేలం వేస్తున్నట్లు బహిరంగంగా ప్రకటించారని కేటీఆర్ తెలిపారు.

### 2021, డిసెంబర్ 8న కేంద్రానికి కేసీఆర్ లేఖ..

బొగ్గు గనులను వేలం వేయొద్దని 2021, డిసెంబర్ 8న కేంద్రానికి నాటి సీఎం కేసీఆర్ లేఖ రాశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి బొగ్గు గనులను అప్పగించాలని లేఖలో పేర్కొన్నారు. బీహార్‌లోని చెస్నా అనే ప్రాంతంలో ఆనాడు బొగ్గు బావిలో ప్రమాదం జరిగి వందల మంది కార్మికులు చనిపోయారు. నాటి కేంద్ర ప్రభుత్వం.. బొగ్గు గనులు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల కిందనే ఉండాలని, ఉంటేనే రక్షణ చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పి, 1975 %-% 76 లో నాటి కేంద్ర ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుంది. దాన్ని ఉటంకిస్తూ కేసీఆర్ లేఖ రాశారు. ప్రస్తుతం సింగరేణిలో 51 శాత రాష్ట్రం వాటా, 49 శాతం కేంద్ర వాటా ఉంది. కాబట్టి సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని కేసీఆర్ అడిగారు. నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిసెంబర్ 11, 2021.. ప్రధానికి లేఖ రాశారు. నాలుగు బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలి. వేల మంది వర్కర్లు రోడ్డున పడుతారని చెప్పారు. కానీ ఇవాళ బొగ్గు గనుల వేలంలో పాల్గొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేత చెప్పించారని కేటీఆర్ గుర్తు చేశారు.

### ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర ఇది..

మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బొగ్గు మంత్రిత్వ శాఖ ద్వారా ఏ టెండర్, వేలం లేకుండా.. ఒడిశాలో రెండు గనులను నైవేల్లి లిగ్నైట్ లిమిటెడ్‌కు అప్పగించారు. గుజరాత్‌లో గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, గుజరాత్ ఇండస్ట్రీ పవర్ లిమిటెడ్‌కు 2015లో నాలుగు బొగ్గు గనులు అప్పజెప్పారు. ఒక వైపు ఒడిశాలో రెండు, గుజరాత్‌లో రెండింటికి ఐదు బొగ్గు గనులు అప్పజెప్పారు. తమిళనాడులోనూ ప్రభుత్వ రంగ సంస్థకు బొగ్గు గనులు వేలం లేకుండా ఇచ్చారు. అదానీకి బైలదిల్లా గని కేటాయించడం వల్ల విశాఖ ఉక్కు నష్టాల్లోకి వెళ్లింది. కానీ వైజాగ్ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో పోయింది ప్రయివేటీకరణకు అప్పగిస్తున్నామని కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. సింగరేణి విషయంలో కూడా ఇదే వైఖరి అవలంభిస్తారు. సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర ఇది. రేవంత్ రెడ్డి వ్యతిరేకత ఎందుకు మాయమైంది. ముఖ్యమంత్రిగా వేలం పాటలో పాల్గొంటామని చెబుతున్నారు. ఇది దారుణం అని కేటీఆర్ మండిపడ్డారు.

### సింగరేణిని కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే

కేంద్రం మా మెడ మీద కత్తి పెట్టినా బొగ్గు గనులను వేలం వేయకుండా చూశాం. తొమ్మిదిన్నరేండ్లు సింగరేణిని కాపాడుకున్నాం. సింగరేణి లాభపడితే మన రాష్ట్రానికి లాభం జరుగుతుంది. కార్మికులు లాభపడుతారు. సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ ఊదితే దక్షిణ భారతదేశం అంధకారంలోకి వెళ్లిన పరిస్థితి. ఎప్పటికైనా సింగరేణిని కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే. మన గనుల్లో మనం బొగ్గు తవ్వుకోకుండా అడ్డుకోవడం దుర్మార్గం. సింగరేణి కార్మికులు అన్నీ అర్థం చేసుకోవాలి. సింగరేణి బొగ్గు బ్లాకులను కార్పొరేట్ గద్దలకు కట్టబెట్టడాన్ని ఖండిస్తున్నాం. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ఖతం చేసినట్టే సింగరేణిని ఖతం చేస్తారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 సీట్లు ఇచ్చినందుకు సింగరేణిని నాశనం చేస్తున్నారు. ఇక్కడి ప్రభుత్వ చేతగానితనం వల్లే మనకు క్యాప్టివ్ మైన్స్ ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి దోపిడీకి తెర తీశాయి. కేసీఆర్ ఆనాడు బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనలేదు. బీఆర్ఎస్ లోక్‌సభలో లేదు కాబట్టే.. ఇవాళ సింగరేణి గనులను వేలం వేస్తున్నారు. 2021లో కేంద్రానికి లేఖ రాసిన రేవంత్ ఇప్పుడెందుకు మారిపోయాడు. రేవంత్ రెడ్డికి కేసుల భయం పట్టుకుందా..? సింగరేణిని బొందపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీ నిర్ణయానికి కాంగ్రెస్ ఎందుకు వంత పాడుతోంది. రేపు వేలం పాటలో డిప్యూటీ సీఎం ఎందుకు పాల్గొంటున్నారు. సింగరేణి మెడపై కేంద్రం కత్తి పెట్టింది. కేంద్రం పెట్టిన కత్తికి కాంగ్రెస్ సానబెడుతోంది. పాటను ఉప సంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాం అని పేర్కొన్నారు.

# మలబార్ గోల్డ్‌లో మగువల మనసు దోచే ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో ప్రారంభం

## ఈనెల 20 నుంచి 23 వరకు ప్రదర్శన





హిమాయత్ నగర్ : జూన్ 20 (వాయిస్ టుడే) బంగారం, వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను "ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో " పేరిట హిమాయత్ నగర్ లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఈనెల 20 నుంచి 23 వరకు నిర్వహిస్తుంది. గురువారం ప్రముఖ మోడల్స్ , వినియోగదారుల చేత ఆభరణాల ప్రదర్శన ను షో రూమ్ వారు ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ఆభరణాలు అద్వితీయమైన కళా నైపుణ్యతతో అంతులేని ఆకర్షణతో మగువల మనసు దోచే విధంగా కళాత్మక ధోరణిలో ఆకట్టుకున్నాయి. వీరి వద్ద మైన్ పేరుతో వజ్రాభరణాలు, ఏరా పేరుతో అన్కట్ డైమండ్ జ్యువలరీ, జాతి రత్నాభరణాలు కలిగిన ప్రేష్యా, హస్తకళ నైపుణ్యంతో తయారైన ఎత్నిక్స్ ఆభరణాలు, పిల్లల కోసం స్టార్ లెట్ ఆభరణాలు, మధ్య వయస్సు వారికోసం జోల్ ఆభరణాలు, భారతీయ ప్రాచీన సాంప్రదాయం ఉట్టిపడేలా డివైన్ ఆభరణాలు మలబార్ షో రూమ్ లో అందుబాటులో ఉన్నాయి.

ఈ ఆభరణాలన్నీ జాతీయ అంతర్జాతీయ సంస్థలచే ధృవీకరించబడి ఉన్నాయి. 28 దశల్లో నాణ్యత పరీక్షలను పూర్తిచేసి అత్యుత్తమ నాణ్యత గల వజ్రాభరణాలను అందిస్తుంది. కొన్ని ఆభరణాలపై జీవితకాల నిర్వహణ, ఏడాది పాటు ఉచిత భీమా, మరియు బై బ్యాక్ హామీ వంటి విలువ ఆధారిత సేవలను అందిస్తుంది.. కనుక వినియోగదారులు శ్రేయోభిలాషులు మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ లో ఆభరణాలను కొని ఆనందంగా ఉండవచ్చునని వారు తెలిపారు. కేరళ రాష్ట్రంలో 1993 వ సంవత్సరములో స్థాపించబడిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ షో రూమ్ నేటికీ ప్రపంచవ్యాప్తంగా 350 కు పైగా షో రూమ్లు 14 హోల్సేల్ యూనిటను నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో ఆరో స్థానంలో నిలిచింది. డెలాయి ట్ వారి గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్లో 19వ స్థానం కైవసం చేసుకుంది. ఈనెల 20 నుంచి హిమాయత్ నగర్ మలబార్ గోల్డ్ మరియు డైమండ్ షో రూమ్ లో జరిగే ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జువెలరీ షో లో వినియోగదారులు శ్రేయోభిలాషులు పాల్గొనాలని కొరారు. తమకు నచ్చిన ఆభరణాలను సొంతం చేసుకోని తమ నుంచి గొప్ప నమ్మకాన్ని సొంతం చేసుకోవాలని షోరూమ్ మేనేజర్ , ఇతర నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.



## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమములో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ డివిజన్ ,ప్రభుత్వ పాఠశాలలో జడ్పిహెచ్ఎస్ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,వారితో పాటుగా స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి ,మాజీ కోర్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు పాల్గోన్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మేల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నిర్మూలన యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం జరుపుకుంటారు. పిల్లలు కౌమారదశలో ఉన్నవారిలో సాధారణంగా పరాన్నజీవి పేగు పురుగులు అని పిలువబడే సాయిల్-ట్రాన్స్మిటెడ్ హెల్మిన్త్స్, ఎస్ టి హెచ్ యొక్క ప్రాబల్యాన్ని తగ్గించడం ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ఉద్దేశమన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం, వండని కలుషితమైన ఆహారం,మిఠాయిలు,జంక్ ఫుడ్ తీసుకోవడం వంటి వివిధ కారణాల వల్ల పిల్లల్లో వార్మ్ ఇన్ఫెక్షన్ ఏర్పడుతుందన్నారు.నులిపురుగు నివారణకు ట్యాబ్లెట్ లను పిల్లలకు అందించారు,అలాగే పుస్తకాలను పిల్లలకు పంపిణి చెశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సౌందర్య లతా ,హెడ్ మాస్టర్,లతా ,జిహెచ్ఎంసీ ఆధికారులు డి ఇ,చందన,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,బాబు యాదవ్ ,బివి చారి,ముస్తాక్,జహంగీర్ ,సురం శంకర్ ,చాంద్ పాషా,బొసాని పవన్,ప్రశాంత్ గౌడ్,రామసహాయం శ్రీనివాస రెడ్డి,కొప్పు నర్సింగ్ రావు,జంగయ్య,తుట్ నరసింహ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి,ఆలే రమేష్ ,శ్రీకాంత్ గౌడ్,రవి కుర్న లక్ష్మి,అరవింద్ నగర్ లక్ష్మి,రేణుక,మహేందర్,చేగురి శ్రీను,రామక్రిష్ణ రెడ్డి ,మధు ముత్యాల,ప్రవీణ్,అనంద్ యాదవ్ మరియు ఉప్పల్ ప్రాథమిక అరోగ్య కేంద్రం నుంచి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఓయూలో భువనేశ్వరి పుట్టినరోజు సంబరాలు

### మొక్కలు నాటిన సీబీఎన్ ఫ్యాన్స్



సికింద్రాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఎన్టీఆర్ ట్రస్ట్ ట్రస్టీ నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలు సీ బీ ఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్, స్కూల్ ఆఫ్ సీ బీ ఎన్ ఆధ్వర్యంలో తలారి శ్రీనివాసరావు ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఎదుట కేక్ కట్ చేసి అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపద సమయంలో కృంగిపోకుండా కుటుంబానికి , పార్టీకి ,నేతలకు, కార్యకర్తలకు, ప్రజలకు అండగా నిలిచిన గొప్ప ధీర వనిత నారా భువనేశ్వరి అని, ఎన్టీఆర్ కుమార్తె గా క్రమశిక్షణ కలిగిన మహిళ గా , చంద్రబాబు నాయుడు సతీమణి గా గొప్ప పరిపాలన దక్షత, తో పాటుగా తండ్రి మరియు భర్త స్ఫూర్తితో విద్యా , వైద్య ,ఆరోగ్య రంగాల్లో ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న వ్యక్తి అన్నారు. గత జగన్ ప్రభుత్వం చంద్రబాబు నాయుడ్ని అకారణంగా 53 రోజులు జైల్లో పెడితే, ప్రజల కార్యకర్తలకు నేతలకు ధైర్యం, భరోసా కల్పించి తన సత్తా చాటుకున్న ఈ తరం మహిళ అన్నారు. ఇటు నందమూరి కుటుంబ అటు మెట్టినింటి ప్రతిష్టాత్మను పెంపొందించిన వారు నారా భువనేశ్వరి అన్నారు. కార్యక్రమంలో సతీష్ గౌడ్, సప్పిడి గోపయ్య , బాబులాల్ మహాజన్ , శంకర్ శివ , శంకర్ గౌడ్ , సందీప్ గౌడ్ , లక్ష్మణ్ యాదవ్ , స్వాతి , సరస్వతి , మనిషా , తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై సమీక్ష జరిపితే జోనల్ కార్యాలయంలో జలపాలి

### కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి: జూన్ 20(వాయిస్ టుడే) కూకట్ పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శించిన నేపథ్యంలో కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొంది అప్పటి టిఆర్ఎస్ అధికార పార్టీ అభివృద్ధి పేరుతో టిఆర్ఎస్ లో చేరిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులను అణిచివేస్తూ ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేస్తూ నిజం కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో అధికారులతో క్యాంప్ కార్యాలయంలో రివ్యూ చేసి అధికారులను బెదిరించే విధంగా బెదిరించి దోరణిలో వ్యవహరించడం సరికాదన్నారు. రివ్యూ సమావేశాన్ని నిర్వహిస్తే జోనల్ కార్యాలయంలో గతంలో నిర్వహించేవారని, అసలు క్యాంప్ కార్యాలయం నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రివ్యూ మీటింగ్స్ పూర్తయిన తర్వాత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి కోసం తనకంటే చిన్నవాడైన సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తానని మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మరోవైపు ఎంపీ ఈటల రాజేందర్ ను సైతం కలుస్తానని ప్రకటించారు. అదేవిధంగా నియోజకవర్గంలో అభివృద్ధి మూడు నెలలుగా కుంటుబడిపోయిందని మాట్లాడటం సరికాదన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా నెల రోజులకు పైగా ప్రభుత్వ నిధులు కేటాయింపులు జరుపకూడదనే విషయం తెలియదాని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉంటే కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీలు మారిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బిజెపిలో చేరుతారా ఆయనకు రాజకీయ బిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీలో చేరుతారా అనే అనుమానాలు ప్రజలకు ఉన్నాయని, ఆ విషయాన్ని బహిర్గతం చేయాలని శేరి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు.




## నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట

### తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్

ఖైరతాబాద్ : జూన్ 20 ( వాయిస్ టుడే ) రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఫుడ్ సేఫ్టీ అధికారులు పలు బార్లు , పబ్ లలో తనిఖీలు చేపట్టడాన్ని తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ స్వాగతించింది. హైదరాబాద్ రాష్ట్ర అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ మాట్లాడుతూ... నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేశారని... అందులో భాగంగా హోటళ్లు , బార్లు , పబ్ లలో ప్రత్యేక టీమ్ లు డ్రైవ్ చేపడుతున్నారని పేర్కొన్నారు. తాము బార్ అండ్ రెస్టారెంట్ లలో ఫుడ్ ట్రేడ్ లైసెన్స్ లతో తగు జాగ్రత్తలు తీసుకొని , ఫుడ్ ను సప్లై చేస్తున్నా...తమ రెస్టారెంట్ లపై దాడులు చేసి కేసులు పెడుతున్నారని వాపోయారు. లక్షలకు లక్షలు ఫైన్ రూపంలో వేసి ఇబ్బందులకు గురిచేయతున్నారని...తక్షణమే ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. వైన్ షాపు లోని పర్మిట్ రూమ్ లలో ఎలాంటి పరిశుభ్రత పాటించకుండా , ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ పర్మిట్ రూమ్ లలో విక్రయిస్తున్న తినుబండారాల శ్యాంపిల్స్ సేకరిస్తే , అవి ఎంత ప్రమాదకరమో అర్థం అవుతుందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని , పర్మిట్ రూమ్ లో కూడా రైడ్స్ నిర్వహించాలని దామోదర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రమ్యకృష్ణ , రాజు గౌడ్ , నరసింహా గౌడ్ , వెంకన్న గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ , కార్యదర్శులు పల్లె నరసింహా రావు , తిరుపతయ్య గౌడ్ , మోహన్ గౌడ్ , ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారుల సస్పెండ్

సికింద్రాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): విధులు సక్రమంగా నిర్వర్తించ కుండా నిర్లక్ష్యం వహిస్తున్న కారణంగా మారేడుపల్లి తహసీల్దార్ పద్మ సుందరి, గిర్ధవార్ పి.ప్రసన్న లక్ష్మి, రికార్డ్ అసిస్టెంట్ ఎస్.రవి లను విధుల నుండి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సస్పెండ్ చేశారు. గురువారం రోజు ఆయన మారేడ్పల్లి ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యాలయంలోని అన్ని రకాల రిజిస్టర్లలను అయన తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి ఎవరెవరు ఎక్కడికి వెళ్లారని వాకబు చేశారు. ఇన్వర్డ్ రిజిస్టర్ను పరిశీలించి ప్రతి దరఖాస్తును ఇన్వర్డ్ చేసి దరఖాస్తుపై డేట్ స్టాంప్ వేసి సంబంధిత సెక్షన్ కు అందజేయాలని ఆదేశించారు. సంబంధిత సెక్షన్లు బాధ్యతగా, జవాబుదారితనంగా పనిచేసి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. విధులు, రికార్డులు సక్రమంగా నిర్వహించని ఉద్యోగులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాహసిల్దార్ కార్యాలయ స్థాయి, ప్రజావాణి, ప్రజా దర్బార్, లోకయుక్త, హ్యూమన్ రైట్ కమీషన్, కోర్టు కేసుల రిజిస్టర్ల నిర్వహణతో పాటు నివేదికలను నిర్దేశించిన లక్ష్యం లోగా డిస్పోస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీల్లో ఆయన వెంట సికింద్రాబాద్ ఆర్డీవో దశరథ్ సింగ్ పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లో అగ్ని ప్రమాదానికి గురైన రైల్ ప్యాంట్రీ కార్

### అప్రమత్తమై పెద్ద ప్రమాదాన్ని తప్పించిన సిబ్బంది



సికింద్రాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): మెయింటెనెన్స్ కోసం నిలచియున్న రైల్ ప్యాంట్రీ కార్ కోచ్ లో అనుకోకుండా మంటలు చెలరేగి ప్యాంట్రి కోచ్ దగ్ధమైన సంఘటన గురువారం రోజు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లోని రైల్ కోచింగ్ డిపో వాషింగ్ లైన్లో జరిగింది. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం ఉదయం 10:30 సమయంలో మెయింటెనెన్స్ కోసం లైన్ లోకి వచ్చిన రైల్ కోచ్ నుండి పొగలు రావడాన్ని గమనించిన మెయింటెనెన్స్ సిబ్బంది వెంటనే సంబందిత అధికారికి,రాష్ట్ర ప్రభుత్వ అగ్నిమాపక వ్యవస్థ అధికారుల కూ సమాచారం అందించారన్నారు. స్టేషన్లో ని రైల్వే సిబ్బంది వెనువెంటనే ఘటనాస్థలికి చేరుకుని అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరాలతో మంటలను అదుపు చేసి, మంటలు ఇతర కోచ్ లకు వ్యాపించకుండా కోచ్ ను ఇతర కోచ్ల నుండి వేరుచేయడం జరిగిందనీ, ఉదయం 11.30 గంటలకు పరిస్థితి అదుపులోకి వచ్చిందన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ సంఘటనా స్థలాన్ని సందర్శించి, అగ్నిప్రమాద సంఘటనకు సంబందించిన అంశాలపై సమీక్షించి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డివిజనల్ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ డివిజన్, డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీ భరతేష్ కుమార్ జైన్ జరిగిన సంఘటనపై జనరల్ మేనేజర్కు వివరించారు.



## బడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి మరువలేనిది

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్ పల్లిబీ జూన్ 20(వాయిస్ టుడే) దివంగత నేత మాధవరం సుదర్శన్ రావు 66వ పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని ముసాపేట డివిజన్ గూడషెడ్ రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ మరియు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మాధవరం సుదర్శన్ రావు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో పాటుపడ్డారని, శ్రీకాకుళం నుండి వలస వచ్చిన వారికోసం ఎంతో శ్రమించి వారికీ శాశ్వత నివాసం ఏర్పాటు చేయడంలో ఆయన పాత్ర కీలక పాత్ర పోషించారని అన్నారు.



## దోమల వ్యాప్తి చెందకుండా చెరువులు, నాలాల్లో ఆయిల్ బాల్స్ వేసిన ఎండమాలజీ సిబ్బంది

కూకట్ పల్లిబీ జూన్ 20(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ అంబేద్కర్ నగర్ ముళ్ళకత్వ చెరువులో జిహెచ్ఎంసి ఎంటోమోలజీ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో చెరువులో లార్వా వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్లను వేసే కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుల్లో గుర్రపు డెక్కలు, నాచు వంటి వ్యర్థాలు పేరుకుపోవడంతో దోమల వ్యాప్తి అధికమవుతుందన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో వరద సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నాలాలలో పూడిక జీతాలు చేపట్టి కార్యక్రమంలో ఎంటోమోలజి సిబ్బంది నగేష్, మహేందర్ రెడ్డి, దామోదర్, ఎన్.జి.ఓ రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.



## సిట్టింగ్ జడ్జిచే సమగ్ర న్యాయ విచారణ జరిపించాలి

**దోషులను కఠినంగా శిక్షించాలి**

**24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలి**

ఇబ్రహీంపట్నం: జూన్20 (వాయిస్ టుడే) నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేయటం జరిగింది. ఈ సందర్భంగా సీపీయం జిల్లా కార్యవర్గ సభ్యులు బి. సామెల్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైనటి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని ఆయన అన్నారు. దేశ భవిష్యత్తుతో మోడీ చలగాటమాలడం సరికాదన్నారు దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటం సరైన పద్ధతి కాదన్నారు బిజెపి అధికారంలో ఉన్నంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతావని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరైన పద్ధతి కాదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాయల పకీరు మాటలు చెప్పుతూ పూట గడపాలని చూస్తా ఉండడం సరికాదన్నారు ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీయం మున్సిపల్ కార్యదర్శి చింత పట్ల ఎల్లేష, సీపీయం మండల కార్యవర్గ సభ్యులు డి.గణేష్, పి జగన్,సీహెచ్.బుగ్గరాములు, మండల కమిటీ సభ్యులు బోడ రమేష్, వీరేశ్, మస్కు చరణ్, చెనమోని రాఘవేందర్,మద్దెల శ్రీకాంత్, వంశీ మధు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు




## కేసీఆర్ న్యాయవ్యవస్థ మీద ఏ మాత్రం నమ్మకం ఉన్నా జస్టిస్ నర్సింహా రెడ్డి కమిషన్ ముందు హాజరు కావాలి

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్**

కూకట్‌పల్లి : జూన్ 20(వాయిస్ టుడే) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాంధీ భవన్ లో సాంకేతిక నైపుణ్యాల కోసం ఐటిఐలను ఏటిసిలుగా మార్చడానికి రూ. 2వేల 3 వందల కోట్ల రూపాయలు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, కాల్వ సుజాత గుప్తా ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడు హైదరాబాద్ కు ఏజిల్లా నుంచి ఎవరు వచ్చినా ఐటీఐ సర్టిఫికెట్ ఉంటే ఏ కంపెనీలో ఏదో ఉద్యోగం దొరికేదని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఐటీఐ లు నిరుపయోగంగా మారాయని, ఐటీఐల్లో నేర్పించే నైపుణ్యాలు విద్యార్థులకు ఉపయోగం లేకుండా పోయాయన్నారు. హైదరాబాద్ నగరాన్ని సాంకేతిక, పారిశ్రామిక నగరంగా అన్ని రకాలుగా అభివృద్ధిన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇప్పుడు చాలా రోజుల తరువాత మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్ళీ ఐటీఐలకి పునర్వ వైభవం తీసుకురావాలని ప్రియతమ ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో రెండు వేల మూడు వందల మూడు వందల కోట్ల రూపాయలు కేటాయించి భవిష్యత్ తరాలకి, విద్యార్థులకు మంచి భవిష్యత్ ఇవ్వాలని మంచి నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు. హరీష్ రావు తప్పులు మాట్లాడుతున్నారని, చంద్రబాబుని చూసి నేర్చుకోండని హరీష్ రావు మాట్లాడే మాటలకి కొంచమైనా విజ్ఞత ఉందా అని ప్రశ్నించారు. పది సంవత్సరాలు మంత్రిగా ఉండి రాష్ట్రాన్ని ఆరు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిన హరీష్ రావు, కేసీఆర్ ఘనత అన్నారు. కేసిఆర్ రూ.లు, 3, 4 రూపాయల లోపు వచ్చే విద్యుత్ రూ.6 రూపాయల పెట్టి కొని, ఎనభైతొమ్మిది వేల కోట్ల రూపాయల నాశనం చేసారని, డిస్కంల ఆన్నింటిని అప్పుల పాలు చేసారని అన్నారు. కేసిఆర్ తప్పు చేయకపోతే ఎటువంటి అవినీతికి పాలుపడకపోతే నిజాయితీగా చేసి ఉంటే మీకు న్యాయవ్యవస్థ మీద ఏ మాత్రం నమ్మకం ఉన్నా జస్టిస్ నర్సింహా రెడ్డి కమిషన్ ముందు హాజరు కావాలని సత్యం శ్రీరంగం డిమాండ్ చేసారు.

# వృధాగా మారిన తార్నాక ఫుట్ ఓవర్ బ్రిడ్జి

## ప్రారంభం నుండి పనిచేయని లిఫ్ట్

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు




సికింద్రాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అసమర్థత కారణంగా కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అవుతుంది. ముందస్తు ఆలోచనలు లేకుండా కోట్లాది రూపాయలతో చేపట్టిన నిర్మాణాలు వాడుకలోకి రాకుండా నిరుపయోగంగా నిలిచిపోతున్నాయి. తార్నాక లాలపేట ప్రధాన రహదారిలో ని సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద సుమారు రూ2 కోట్ల తో ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిరుపయోగంగా మారింది. నిర్మాణ సమయంలోనే నత్తనడకన సాగిన ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తయిన, ప్రారంభానికి నోచుకోవడానికి ఏడు నెలల కాలం పట్టింది. ప్రజలతోపాటు, స్కూల్ పిల్లలకు రోడ్డు దాటడానికి ఉపయోగకరంగా ఉంటుందని నిర్మించిన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉపయోగం శూన్యమనే చెప్పవచ్చు.

**ఆలస్యంగా అందుబాటులోకి..**

దాదాపు రెండు కోట్ల రూపాయల నిదులతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టినప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నిర్మాణం పూర్తయ్యేసరికి ఏడాది కాలం పట్టింది. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అంతర్గత రాజకీయాల కారణంగా నిర్మాణం పూర్తయిన ప్రారంభం కావడానికి కొన్ని నెలలు పట్టింది.

**నాటి నుండి నేటి వరకు పనిచేయని లిఫ్ట్..**

చిన్నపిల్లలు, వృద్ధులకు సహాయకారంగా ఉంటుందని భావించి ఏర్పాటు చేసిన లిఫ్టు ప్రారంభం అయిన రెండు రోజులకే మూతపడింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం కారణంగా ఇప్పటికి లిఫ్ట్ పనిచేయడం లేదు. లిఫ్ట్ పని చేయకపోవడం వల్ల స్కూల్ పిల్లలు బరువైన తమ బ్యాగులతో మెట్ల మార్గం ద్వారా ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎక్కలేక పోతున్నారు. ప్రజలకు అంతగా అవసరం లేని కారణంగా ఎవరు ఈ బ్రిడ్జిని సరిగా వాడుకోలేకపోతున్నారు. ముందుచూపు, అవగాహన లేని కారణంగా ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం వల్లే ఇలా నిరుపయోగంగా మిగిలిపోయిందని పలువురు అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, స్థానికులు..**

బ్రిడ్జి నిర్మాణం కారణంగా స్కూల్ ముందర ఉన్న రోడ్డు మార్గాన్ని మూసివేసి ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేశారు. బ్రిడ్జ్ ద్వారా రోడ్డు దాటాలన్న చాలా సమయం పడుతుందని, చిన్నపిల్లలు ఎక్కలేకపోతున్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల స్కూలుకు వెళ్లాలన్నా, రోడ్డు దాటాలన్న అర కిలోమీటర్ తిరగాల్సి వస్తుంది. స్కూల్ సమయంలో పిల్లలు రోడ్డు దాటడం చాలా సమయం పడుతుంది. కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు..**

అనవసరంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించి కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా చేశారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాదాచారులు, విద్యార్దులు రోడ్డు దాటడానికి ఈ బ్రిడ్జ్ ఉపయోగకరంగా ఉంటుందని చెప్పిన అధికారులు,పాలకులు ప్రారంభించి చేతులు దులుపుకున్నారని మండిపడుతున్నారు. లిఫ్ట్ పనిచేయక నెలలు గడుస్తున్న కనీసం అటువైపు కన్నెత్తి చూసిన అధికారులు లేరన్నారు. లిఫ్ట్ పనిచేయక పోవడంతో తమ పిల్లలు స్కూల్ బ్యాగులతో అన్ని మెట్లు ఎక్కి దిగడం చాలా కష్టంగా ఉంటుందన్నారు. కనీసం లిఫ్ట్ సహాయంతో అయినా బ్రిడ్జి పై నుండి రోడ్డు దాటాలి అనుకుంటే లిఫ్ట్ కూడా పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి పేరుతో ఉన్న దారిని ఐరన్ గ్రిల్స్ తో మూసి వేయడంతో తమ పిల్లలను, బరువైన స్కూల్ బ్యాగ్ లతో తీసుకొని అర కిలోమీటర్ తిరిగివచ్చి రోడ్డు దాటాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య తో పాటు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని వాపోతున్నారు.




## నీట్‌ను రద్దు చేసి సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలి: సీపీఐ(ఎం)



కూకట్ పల్లి : జూన్ 20(వాయిస్ టుడే) నీట్ నిర్వహణ ఫలితాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణల నేపథ్యంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో గురువారం శ్రీ శ్రీ నగర్ సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాలానగర్, కూకట్ పల్లి జంట మండలాల కార్యదర్శులు ఐలాపురం రాజశేఖర్, ఎం. శంకర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్ష లో (నేషనల్ టెస్టింగ్ సెంటర్) అవకతోవకలు జరిగాయని, పరీక్ష లను రద్దు చేసి సుప్రీంకోర్టు న్యాయ మూర్తితో విచారణ జరిపించాలని వారు డిమాండ్. ఈ నేపథ్యంలో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు కష్టపడి పరిక్ష రాయాలని చూస్తే పరీక్ష పత్రాలను రూ. 30లక్షల నుండి రూ.50లక్షల వరకు అమ్ముకుని విద్యావ్యవస్థ నీరు గార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రభుత్వం వెంటనే స్పందించి భాద్యులపై చర్యలు తీసుకుని, పేపర్ లీకేజీకి ప్రధాన మంత్రి బాధ్యవ వహించి సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్, తాజ్, రాము, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బస్తీలో డీజే దుకాణాన్ని తొలగించాలని సీఈఓను ఆశ్రయించిన బస్తివాసులు



కంటోన్మెంట్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని మూడో వార్డులో సుభాష్ నగర్ బాలం రాయి లో చుట్టూ ఇండ్లు ఉన్న బస్తీలో గత కొన్ని సంవత్సరాలుగా యమహా డీజే సిస్టం దుకాణం ను నడిపిస్తున్న యజమాని శ్రీనివాస్ దుకాణాన్ని వెంటనే మూసి వేయించాలని కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్ కు బస్తీ వాసులతో కలిసివినతి పత్రం అందజేశారు రాత్రి సమయంలో పెద్ద శబ్దంతో డీజే ని నడుపుతూ చుట్టుపక్కల నివసించే వారికి డిజె సౌండ్ తో రాత్రిలో నిద్ర లేకుండా చేస్తున్న డిజె సౌండ్ దుకాణాన్ని తక్షణమే మూసివేయాలని ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దళిత రత్న అవార్డు గ్రహీత దుర్గం రవికుమార్ సంద్రపాటి నాగరాజు, సాయి రెడ్డిలు కలిసి సీఈఓ కు వెల్లడించారు . ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కంటోన్మెంట్ అధికారులకు పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని వారు తెలిపారు అయినా ఏమాత్రం పట్టించుకోకుండా ప్రతిరోజు రాత్రి సమయంలో సౌండ్ ను పెట్టి రాత్రంతా నిద్రలేకుండా చేస్తున్నాడు అని బస్తీ వాసులు ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని అన్నారు. చిన్నపిల్లలు నిద్రపోతున్న సమయంలో ఆ సౌండ్ కు ఒక్కసారిగా పిల్లలు నిద్రలేచి భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు తక్షణమే సౌండ్ సిస్టం దుకాణాన్ని అక్కడి నుండి తొలగించాలని అధికారులను కోరమని వారు తెలిపారు. వెంకట్ , సురేష్ ,వేణు శ్రీకాంత్,లతో కలిసి అధికారులను ఆశ్రయించమని వారు తెలిపారు.



## బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా వేద్ ప్రకాష్

సికింద్రాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆందోల్ బొమ్మన బోయిన వేద్ ప్రకాష్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు విద్యానగర్ బిసి భవన్ లో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వేద్ ప్రకాష్ యాదవ్ కు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడారు. బీసీ కులగణన చేసిన తర్వాతనే మున్సిపల్ కార్పొరేషన్ పంచాయతీ ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతయ్య మాట్లాడుతూ బీసీల వాటా తేల్చి రిజర్వేషన్లు ను పెంచాలని కోరారు. వేద్ ప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం రావాలంటే పోరాటం చేస్తేనే రాజ్యాధికారానికి దగ్గరవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల కృష్ణ, వినోద్ కుమార్, వెంకటేష్, వేముల రామకృష్ణ, లాల్ కృష్ణ, రాజేందర్, గొరిగే మల్లేష్ యాదవ్, నీల వెంకటేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## 317 జీవో అమలు చేయడం సంతోషకరం

**ముఖ్యమంత్రికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు: మామిడి నారాయణ**

సికింద్రాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): గత 9 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను అరి గోస పెట్టిందని కనీసం సమస్యలు కూడా పరిష్కరించలేదని తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి నారాయణ అన్నారు. రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యను పరిష్కరించారని కొనియాడారు. ఉద్యోగులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న 317 జీవోను అమలు చేయడం సంతోషకరమన్నారు. స్థానికత ఆధారంగా సెంట్రల్ గవర్నమెంట్ లో ఉద్యోగాలు చేస్తున్న దంపతులు వితంతువులు వివాహం కాని మహిళల అభ్యర్థన మేరకు పునః పరిశీలించి వారు కోరుకున్న చోట రి అలాట్మెంట్ చేయాలని గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# అవినీతికి పరిమితమై బాధ్యతలు మరుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

**అధికారుల అండతో అక్రమ కట్టడాలకు పాల్పడుతున్న యాజమాన్యాలు**

**తూతూ మంత్రంగా కూల్చివేతలు**

**విజిలెన్స్ ఇన్ఫోర్స్మెంట్ విభాగాలు ఏం చేస్తున్నాయి?**





సికింద్రాబాద్, జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): నగరంలో అక్రమ నిర్మాణాలు ఇష్టారాజ్యాంగా వెలుస్తున్నాయి, అక్రమ కట్టడాలు నిలయంగా సికింద్రాబాద్ సర్కిల్ ముందంజలో ఉందని చెప్పుకోవచ్చు, అనుమతులు ఉల్లంఘించి అదనపు బహుళ అంతస్తులను అక్రమంగా నిర్మిస్తున్న యాజమాన్యాలు. అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే అడ్డుకోవాల్సిన బల్దియా అధికారులు, ఫిర్యాదులు వస్తున్నా పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు. ప్రముఖ దినపత్రికల్లో వస్తున్న కథనాలను సైతం ఖాతరు చేయని మున్సిపల్ అధికారులు. బాధ్యతలు మరిచి నిద్రిస్తున్నారా అంటే నిజమని చెప్పుకోవచ్చు, అవినీతికి పరిమితమవుతున్నారు అనడంలో అతిశయోక్తి లేదు.

అక్రమ నిర్మాణాలు, నిబంధనల అతిక్రమించి బహుళ అంతస్తుల కట్టడాలు జరుపుతుంటే ప్రాథమిక స్థాయిలో అడ్డుకోవడానికి విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ విభాగాలు ఉన్నాయన్న సంఘతే మర్చిపోయిన అధికారులు. చైన్ మెన్ లు, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ఉన్నత అధికారులు బాధ్యతలు మరచి అవినీతికి అలవాటు పడి చూసి చూడనట్టు వదిలేస్తున్నారు అనే అనుమానాలు కలగక మానవు.

**అనేక పత్రికల్లో వార్తలు ప్రచురితమైన పట్టించుకోని అధికారులు**

ఇటీవల కాలంలో సికింద్రాబాద్ సర్కిల్లోని తార్నాక ప్రధాన రహదారిలో సెంట్ ఆన్స్ స్కూల్ ఎదురు స్థలంలో జి ప్లస్ 2 అంతస్తులకు అనుమతి తీసుకుని అదనంగా వాణిజ్యపరమైన బహుళ అంతస్తులు అక్రమంగా నిర్వహిస్తున్నారని అనేక దినపత్రికల్లో వార్తలు ప్రచురితమైనా అధికారులు అటువైపుగా చూసి చర్యలు తీసుకున్న దాఖలాలే లేవు. పైగా యాజమాన్యాలు యదేచ్ఛగా వ్యవహరిస్తున్న తీరు అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది.

లాలాపేట్ లోని రైల్వే క్వార్టర్స్ పక్కన గల శ్రీపురి కాలనీ స్ట్రీట్ నెంబర్ 3 లో ప్లాట్ నెంబర్ 17, ఇంటి నెంబర్ 12-1-508/?/27/%ూ%, మరియు ఇంటి నెంబర్ 12-1-508/%దీ%/15 పక్క గల ప్లాట్ లో అనుమతులను అతిక్రమించి ఎక్కువగా అక్రమ అంతస్తులు నిర్మిస్తున్నా పట్టించుకోని బల్దియా అధికారులు. అనుమతులు అయితే ఇచ్చారు కానీ చర్యలు మాత్రం గాలికి వదిలేసినట్టున్నారు.

ఒకే అక్రమ కట్టడంపై పలుమార్లు ఫిర్యాదులు వస్తే గాని లేదా అనేకమార్లు పత్రికల్లో కథనాలు వస్తే గాని, ముడుపులందని కట్టడాలను మాత్రమే టార్గెట్ చేసి తూతూ మంత్రంగా కూల్చివేతలు చేస్తారనీ ప్రజలు వాపోతున్నారు వారసుగూడ, బౌద్ధ నగర్, సీతాఫల్మండి, లాలాపేట ప్రాంతాల్లో అనేక అక్రమ కట్టడాలు వెలుస్తున్న చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు, వారసిగూడ ప్రాంతంలో కొన్ని నిర్మాణాలకు సెల్లార్లు నిర్మిస్తున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి వదిలేస్తున్న అధికారులు అని సందేహం కలుగక మానదు. అధికారులు ఎలాంటి భయానికి గాని ఒత్తిళ్ళ కు గాని లొంగకుండా విధులు సక్రమంగా నిర్వర్తించవలసిన అవసరం, సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకి, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, చైన్ మెన్ లు తమ బాధ్యతలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**అధికారుల అండదండలతో బెదిరింపులకు పాల్పడుతున్న యాజమాన్యాలు**

అవును నిజమే ఈ మధ్యకాలంలో అక్రమకట్టడాలకు పాల్పడుతున్న యజమానులు వార్తలు ప్రచురించిన విలేకరులు, జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడుతూ ఇష్టారీతన వ్యవహరిస్తున్నారు. పైగా అధికారులతో మేము మాట్లాడుకున్నాం మీ కేంటి నొప్పి మీ సంగతి ఏంటో చెప్పండి అంటూ ఫోన్ ద్వారా పలుమార్లు రకరకాల వ్యక్తుల చేత ఫోన్లు చేపిస్తూ దుర్ఘటనలకు పాల్పడుతున్నారు. యాజమాన్యాలు అంతలా మాట్లాడితే, ఇలాంటి యాజమాన్యాల కట్టడాలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే, అధికారుల అండదండలు ఉన్నట్లే అనే అనుమానం నిజమవుతూనెవుంది. కొంతమంది యాజమానులైతే అక్రమ కట్టడాలపై వార్తలు రాసిన విలేకరులు, జర్నలిస్టులు డబ్బులు ఇవ్వాలని బెదిరిస్తున్నారని కేసులు పెడతాం అని కేసులు పెట్టిన సందర్భాలు ఉన్నాయి. బాధ్యత గల పౌరునీగా ఒక జర్నలిస్టుగా తప్పుల్ని జీర్ణించుకోలేకుండా, ఎలాంటి బెదిరింపులకు, దుర్ఘటనలకు, భయపడేది లేదని మా బాధ్యతను మేము నిర్వర్తిస్తామని తెలుపుతూ, వ్యవస్థలోని సంబంధిత అధికారులకు తప్పులను సరిచేయవలసిందిగా గుర్తుచేస్తూ వుంటాం.



## ప్రజాభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**:- ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్, బీర్ల ఐలయ్య**

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే తమ వంతు కర్తవ్యం అని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి ధ్యేయంగా పెట్టుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలో ట్రాన్స్ఫార్మ్ నీ ప్రారంభించారు. కొరటికల్ గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి,కడప పూజ,శంకుస్థాపన చేశారు.అనంతరం పల్లెర్ల,పోతిరెడ్డి పల్లి రెండు గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఇదే పర్యటనలో భాగంగా ఆత్మకూరు కొరటికల్ గ్రామాల మధ్య ఉన్నటువంటి బిక్కేరు వాగు పై చెక్ డాం నిర్మాణ పనులను పరిశీలించారు.గుత్తేదారు ఇప్పటికే పనులు వేగంవతం చేసారని.నాణ్యమైన చెక్ డ్యామ్ నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని గుత్తేదారుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మేయర్ సునీల్ రావు పై ధ్వజ మెత్తిన జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు

కరీంనగర్ జూన్ 20(వాయిస్ టుడే )జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు నగరంలోని ప్రెస్ భవన్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ నగర మేయర్ అభద్రత భావంతో పదవి గండం తప్పించుకోవడం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్దేశపూర్వకంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. గతంలో బండి సంజయ్ వల్ల నగరానికి ఒక్క పైసా లాభం లేదని కేవలం కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ వల్లనే నగరంలో అభివృద్ధి జరుగుతుందని చెప్పిన మేయర్ సునీల్ రావు నేడు అవినీతి ఆరోపణలనుండి తప్పించుకోవడానికి బిజెపి తీర్థం పుచ్చుకునే ఆలోచనతోనే బిజెపి పార్టీని కేంద్రమంత్రి బండి సంజయ్ ని పొగుడుతున్నారు.

మేయర్ సునీల్ రావు అవినీతి చిట్టా సిద్ధమైంది అతి త్వరలోనే నగర ప్రజలందరికీ కరపత్రాల రూపంలో ఇంటింటికి చేరవేయడానికి అవినీతి పత్రాలు సిద్ధం చేస్తున్నాం

తీగల వంతెన, స్మార్ట్ సిటీ పనుల్లో కాకుండా భూ కబ్జాలో కూడా నగర మేయర్ సునీల్ రావు హస్తం తప్పకుండా ఉంది, సొంత బి.ఆర్.ఎస్ పార్టీ కార్పొరేటర్లు చేసిన ఆరోపణలే ఇందుకు నిదర్శనం. మొన్న జరిగిన ఎంపీ ఎలక్షన్స్ లో సొంత పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ ను కాదని బండి సంజయ్ కి సపోర్ట్ చేసి రెండు రోజులుగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినారని సాక్షాత్తు కార్పొరేటర్లు గుసగుసలాడుతున్నారు. రాష్ట్ర మంత్రిగా పొన్నం ప్రభాకర్ ఎక్కడి సమీక్ష సమావేశంలోనైనా సరే పాల్గొనే హక్కు రాజ్యాంగం కల్పించింది, సునీల్ రావు మాటలు రాజ్యాంగాన్ని పరిహాసం చేసే విధంగా ఉన్నాయి, అసలు సునీల్ రావుకు నగరానికి సంబంధమే లేదు బ్రతకడానికి వచ్చి పొన్నం ప్రభాకర్ చొరవతో కాంగ్రెస్ పార్టీలో పిసిసి కార్యదర్శి మార్కెట్ కమిటీ చైర్మన్గా కార్పొరేటర్ వరకు ఎదిగింది నిజం కాదా.

మేయర్ సునీల్ రావుకు ముందు ముందు చూపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం.. బిడ్డ సునీల్ రావు ఖబర్దార్ ఊసర వెల్లి కన్నా వేగంగా పార్టీలు మార్చే ఘనుడివి నువ్వు మేయర్ అయిన తర్వాత చేసినటువంటి అభివృద్ధి పై చర్చించడానికి మేమంతా సిద్ధం.. కరీంనగర్ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడే వ్యక్తి పొన్నం ప్రభాకర్, గతంలో ఎంపీగా ఉన్నప్పుడు అనేక నిధులు తీసుకొస్తే ఆ అభివృద్ధి తప్ప ఇప్పటివరకు చేసిన అభివృద్ధి ఏమీ లేదు, పొన్నం ప్రభాకర్ విమర్శించే స్థాయి నీకు లేదు అతి త్వరలోనే నీ పదవి ఊడుతుంది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు బాణోతు శ్రావణ్ నాయక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం, నగర కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు సాయిరి దేవన్న, ప్రధాన కార్యదర్శి వరహాల చారి, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో తాను ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చుకుంటా

**- పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరిలో హౌసింగ్ బోర్డ్ కాలనీని ఒక ఆదర్శ వంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానన్నమాట నిలబెట్టుకున్న మాజీ మార్కెట్ చైర్మన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్. గురువారంరోజు భువనగిరి పట్టణంలోని 26వ వార్డు బాహర్ పేటలో 10వ వార్డు హౌసింగ్ బోర్డులో పలు అభివృద్ధి పనులు, 30 సంవత్సరాలుగా అస్తవ్యస్థంగా ఉన్నటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ లు ఉన్నారు.



వాయిస్ టుడే
19 Jun 2024 - Page 3

### కబ్జా కోరల్లో బొంతపల్లి కుంట

ఎఫ్టీఎల్లో అక్రమ నిర్మాణాలు

పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

అక్రమ నిర్మాణాలపై చర్యలు. డిఈ ఉషారాణి

ఎఫ్టిఎల్ పరిధి నిర్ధారించి హద్దురాల నాటాలి

చెరువులను కాపాడే బాధ్యత అధికారులదే

స్థానిక రైతుల ప్రజల డిమాండ్

## వాయిస్ టుడే పత్రిక కథనానికి స్పందన

**నేడు బొంతపల్లి కుంటకు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు**



ఇబ్రహీంపట్నం: జూన్20 (వాయిస్ టుడే) మండల కేంద్రంలోని బొంతపల్లి కుంట చెరువు కబ్జాకు గురైన విషయంపై వాయిస్ టుడే దినపత్రికలో రెండు రోజుల క్రితం ప్రచురించిన వార్తకు స్పందించిన ఇరిగేషన్, రెవన్యు అధికారులు. నేడు (శుక్రవారం) రోజున ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కబ్జాకు గురైన 20ఎకరాల బొంతపల్లి కుంట చెరువును పరిశీలించి, కబ్జాలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ అధికారిని డిఈ ఉషారాణి, ఎమ్మార్వో సునీత రెడ్డి తెలిపారు.




ఆలేరు ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు మంద సోమరాజు ఉద్యోగ విరమణ సభకు బుధవారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

- భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



సికింద్రాబాద్ లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు స్వర్గీయ తలసాని శంకర్ యాదవ్ దశదిన కర్మ లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

- భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



మాజీ మంత్రి,మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి జన్మదినం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పిసిసి డెలిగేట్ ఉమ్మడి నల్గొండ జిల్లా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ తదితరుల దృశ్యం. - భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



## త్వరలో తిమ్మాపూర్ మండలంలో పర్యటిస్తా

**రేపటి యోగా లో కార్యకర్తలందరూ పాల్గొనాలి**

**తిమ్మాపూర్ బిజెపి శ్రేణులతో కేంద్ర మంత్రి బండి సంజయ్**

కరీంనగర్ జూన్ 20(వాయిస్ టుడే )పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత వివిధ మండలాల పర్యటన సందర్భంగా ముందు తిమ్మాపూర్ మండలంలో పర్యటిస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ శ్రేణులతో పేర్కొన్నట్లు పార్టీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు.కేంద్ర మంత్రి మొదటిసారి కరీంనగర్ వచ్చిన ఆయనను తిమ్మాపూర్ మండల బీజేపీ కార్యకర్తలు గురువారం ఆయన నివాసంలో కలిసారు.పూల బొకే అందించి,శాలువాతో సన్మానం చేసారు.వివిధ కార్యక్రమాలలో బిజీ ఉన్నందున మండలాల కార్యకర్తలతో కలవలేకపోతున్నానని పేర్కొనట్లు అధ్యక్షులు తెలిపారు.యోగా తో భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు కార్యకర్తలు, ప్రజలతో కలిసి రేపటి యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే ప్రజలేదుర్కొంకొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు అందుబాటులో ఉండాలని సూచించినట్లు తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నట్లు తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, మండల కార్యదర్శి మాడిశెట్టి వెంకటేశం, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,తొర్తి సంతోష్,కిసాన్ మోర్చా అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతం వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జాడి రవళి,వివిధ గ్రామాల బూత్ కమిటీ అధ్యక్షులు చింతల సంపత్ రెడ్డి,వెలుగు మధు,రేగూరి సుగుణాకర్, సింగిరెడ్డి పవన్ సాయిరెడ్డి, పాటకుల చొక్కయ్య, మామిడి రాజు,ఆరెల్లి అన్వేష్,మాడిశెట్టి సత్యనారాయణ,గట్టు రాజు, మహేష్ ఉన్నారు.



## ఒకటి నుండి 19 సంవత్సరాల వయసున్న పిల్లలందరూ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలి

**ఒకటవ డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్**

కరీంనగర్ జూన్ 20(వాయిస్ టుడే )ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నలిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ అన్నారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం తీగల గుట్టపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ఆల్బెండజోల్ టాబ్లెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఇట్టి టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక 1వ డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. మాట్లాడుతూ నలి పురుగుల ద్వారా పిల్లల్లో శారీరకా ఎదుగుదల ఉండదని , వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుందన్నారు . పిల్లలు శారీరకంగా బలంగా ఉన్నప్పుడే చదువుల్లో, ఇతరత్రా అన్ని విషయాల్లోరాణించగలుగుతారన్నారు. ప్రతి ఏటా రెండుసార్లు ప్రభుత్వ పరంగా చేపడుతున్న నలిపురుగుల నివారణ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పిల్లలకు నలి పురుగుల నివారణ మాత్రలను వేయించాలన్నారు .ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర వైద్యులు, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయురాలు , ఏఎన్ఎం , ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## యోగ దినోత్సవం పురస్కరించు కొని..



తొర్రూర్ జూన్ 20 వాయిస్ టూడే, తేది.21-జూన్-2024 రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భం గా జిల్లా ప్రధాన కార్యాలయం మహబూబాబాద్ లోని గిరిజన భవన్ లో ఉదయం 7:00 గంటల కు,తొర్రూర్ సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల,బాలికల పాఠశాలలో యోగా శిక్షణ ను నిర్వహిస్తున్నామని,10 రోజుల నుండి పాఠశాల లోని బాలికల కు యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,ఈ సంవత్సరం యోగా దినోత్సవం థీమ్ గా యోగ ద్వార మహిళ సాధికారత,ఆరోగ్య కరమైన కుటుంబాని కి ఆరోగ్య కరమైన సమాజాని కి మహిళల ఆరోగ్యం ముఖ్యమని డా.నీరంజని,సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఆయుష్ జిల్లా ఇంచార్జ్ ఈ రోజు ఒక ప్రకటన లో తెలియ చేశారు.

## టిఆర్ఆర్-ఆర్ టిసి డయల్ యువర్ డిఎం

తొర్రూర్ జూన్ 20 వాయిస్ టూడే: తొర్రూర్ డిపో పరిసర ప్రాంతాల ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా సోదరుల కు తెలియ జేయునది ఏమనగా తేది 21-జూన్-2024 శుక్రవారం రోజున ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం కలదు.ఇట్టి ప్రోగ్రాం లో తొర్రూర్ ఆర్ టిసి డిపో అభివృద్ధి కి,ప్రయాణికుల కు మెరుగైన సౌకర్యాల కొరకు,ట్రాఫిక్ సంబంధించిన సమస్య ల గురించి డయల్ యువర్ డిఎం తో మీ సమస్యల ను తెలియ జేయ గలరు.మీ సమస్యల ను తెలియ జేయడానికి చేయ వలసిన ఫోన్ నెంబర్ 9959226053 ఇట్లు-ఎస్ టిఐ తొర్రూర్ ఆర్ టిసి డిపో.

## 5 ఎకరాలకు మాత్రమే రైతుభరోసా?



వరంగల్ (వాయిస్ టుడే) జూన్ 20 5 ఎకరాలకు మాత్రమే రైతుభరోసా? రైతుభరోసా మార్గదర్శకాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గుట్టలు, కొండలు, రియల్ ఎస్టేట్ భూములకు రైతుభరోసా ఇవ్వొద్దని నిర్ణయించినట్లు సమాచారం. సాగు చేసే రైతుకు మాత్రమే పెట్టుబడి సాయం దక్కాలనేది ప్రభుత్వ ఉద్దేశమని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఎన్ని ఎకరాల భూమి ఉన్నా.. ఒక రైతుకు 5 ఎకరాలకు మాత్రమే రైతుభరోసా పరిమితం చేయనున్నట్లు తెలుస్తోంది.

# విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

**నులిపురుగులను పూర్తిగా నిర్మూలించాలి..**

**విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి..**

**పాఠశాలల్లో సౌకర్యాలను వినియోగించుకోవాలి..**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




కరీంనగర్ జూన్ 20(వాయిస్ టుడే )నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం ప్రారంభం నులిపురుగులను పూర్తిగా నిర్మూలించేందుకు 1 నుంచి 19 వయస్సున్న చిన్నారులు, విద్యార్థు లందరికీ వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నులిపురుగుల వల్ల అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయని పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కరీంనగర్ పట్టణం సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగర మేయర్ వై సునీల్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు శుభ్రత పాటించాలని, చేతులు, కాళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. పరిశుభ్రతతోనే వ్యాధులను పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు. అపరిశుభ్రంగా ఉండడం వల్లే అనారోగ్య సమస్యలు తరుచూ వస్తుంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని సూచించారు. గురువారం మాత్రలు వేసుకుని వారు ఈనెల 27వ తేదీన వేసుకోవాలని పేర్కొన్నారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని వ్యాసం రాయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. తద్వారా చక్కగా చదువుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. నులిపురుగుల నివారణ కోసం విద్యార్థులు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మేయర్ ఆల్బొండజోల్ మాత్రలు వేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగర మేయర్ వై సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డీఈవో జనార్దన్ రావు, డీఐఓ సాజిదా అతహరి, సల్ల రవీందర్, కార్పొరేటర్లు బండారి వేణు, కచ్చు రవి, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ నాజియా ఫాతిమా, ఎంఈఓ మధుసూదనా చారి, ఆర్బీఎస్ కే డాక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లాంఛనంగా ప్రారంభమైన నులి పురుగులు నిర్మూలన మందుల పంపిణీ



జమ్మికుంట జూన్ 20(వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ మరియు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గురువారం రోజున నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఆల్బెండజోల్ 48 ప్రభుత్వ పాఠశాలలు, 60 అంగన్వాడీ కేంద్రాలు, 16 ప్రైవేట్ పాఠశాలలు, 1 ప్రభుత్వ జూనియర్ కళాశాల, 4 ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఒకటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రెండు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో పిల్లలకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేయడం జరిగింది.ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాలలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్బెండజోల్ వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారు. అలాగే పెద్దంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ దొడ్డే మమత ప్రసాద్ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా ప్రారంభించార.మాత్రలు వేసుకోకుండా ఉన్న పిల్లలకు ఈనెల 27 వ తేదీ నాడు వేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్స్ చందన, బిందు, సంధ్యారాణి,మహోన్నత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మొలుగు ప్రణీత,కల్వల దీప్తి కిషన్ రెడ్డి, దిడ్డి రాము, గాజుల భాస్కర్ , శ్రీపతి నరేష్, బాలికలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ ,సూపర్వైజర్స్ రత్నకుమారి ,అరుణ స్వరూప , సదానందం మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయ ఈ టెక్నో స్కూల్‌లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం

**మున్సిపల్ వైస్ చైర్మన్ చేతులమీదుగా పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు**

జమ్మికుంట జూన్ 20(వాయిస్ టుడే): మున్సిపల్ పరిధిలోని కాకతీయ ఈ టెక్నో స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ టాబ్లెట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోఠి మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఒకటో సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు అందరూ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని కోరడం జరిగింది విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండాలని చురుకుగా చదువుకోవాలని మంచి విటమిన్స్ ఫ్రూట్స్ తినాలని వారు ఉండే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండాలని స్కూల్లో కూడా స్కూల్ యజమాన్యం పరిశుభ్రంగా చూసుకోవాలని స్కూల్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, మెడికల్ ఆఫీసర్ ఆర్ శంకర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రత్నకుమారి, సూపర్వైజర్ డి రజిత, ఏఎన్ఎం, ఆశ వర్కర్స్, కాకతీయ ఈ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు జర్నలిస్ట్ యూనియన్ సమావేశం

**మండల యూనియన్ బాధ్యులు మాట్ల హరికుమార్**



భీమదేవరపల్లి వాయిస్ టుడే జూన్ 20: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో నేడు జర్నలిస్ట్ యూనియన్ సమావేశం నిర్వహిస్తున్నట్లు యూనియన్ బాధ్యులు మాట్ల హరికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ముల్కనూర్ రైతు వేదిక వద్ద జర్నలిస్ట్ యూనియన్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు త్వరలో కొత్త పాలసీ తీసుకువస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. కాగా జర్నలిస్టుల సంక్షేమం కోసం కొత్త పాలసీని త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు ఐక్యంగా ఉండవలసిన అవసరం ఉందని, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఇండ్లు, ఇంటి స్థలాలు సాధించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించనున్నట్లు స్పష్టం చేశారు.



## పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేయించాలి

**- జెడ్ పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ గణపతి**

హుజూరాబాద్ జూన్ 20(వాయిస్ టుడే): నులిపురుగుల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే మాత్రలను వేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు వేసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మాత్రలను 1 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా వేయాలని దానికి తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. మాత్రలు వేయడం ద్వారా పిల్లల ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, కమిషనర్ సల్వాది సమ్మయ్య, డిప్యూటీ డిఏం హెచ్ఓ డాక్టర్ చందు నాయక్, వైద్యాధికారులు డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనా, ఎస్ హెచ్ ఓ సాజీద్, కిషన్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూ న్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు షీ టీమ్స్ వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్ ని సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లాలో విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు తెలుపాలి మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా 8712656425 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంగ్రెస్ పార్టీ బిల్ల ఆనందం, చంద్రమౌళి ళి ఉపాధ్యాయులు ఉన్నారు.

## విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు పంపిణీ

తొర్రూర్ జూన్-20 వాయిస్ టూడే: మహబూబాద్ జిల్లా తొర్రూర్ మండలం హరిపిరాల హైస్కూల్ లో గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో విద్యార్థుల కు నులి పురుగుల నివారణ (ఆల్బెండ జోల్) మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భం గా పాఠశాల హెచ్ఎం బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.,విద్యార్థులు ఆహారం,ఇతర పదార్థాలు తినే ముందు చేతుల ను శుభ్రం గా కడుకోవాలని తెలియ చేశారు. విద్యార్థులు ప్రతి రోజు వ్యక్తి గత పరి శుభ్రత ను పాటించాలని,స్వచ్ఛమైన నీరు,వేడి ఆహార పదార్థాల ను తీసు కుంటే ఆరోగ్యం గా ఉంటారని సూచించారు.పరిసరాల లో పరి శుభ్రము గా ఉంచాలని తెలియ చేశారు.కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు ఎం రవి,సుధాకరాచారి,చంద్ర ప్రకాష్, మధుకర్, రాజేశ్వర్, కుమార్, శంకర్, సంపత్, నారాయణ, సంపత్, కుమార్, మహేందర్, రవీందర్,శ్రీనివాసులు,రాజు,రవి,సతీష్,ఆశా,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష పేపర్ లీకేజీ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**బిజెపి పాలిత రాష్ట్రాలలో పేపర్ లీకేజీ జరిగింది.**

**పేపర్ లీకేజీలో బిజెపి నాయకులహస్తం....**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య**



సూర్యాపేట/పెన్ పహాడ్: జూన్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి) నీట్ పరీక్ష కుంభకోణంపై సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్యడిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లాపెన్ పహాడ్ మండల కేంద్రంలోని శ్రీ సత్య ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ మూలంగా 24 లక్షల కుటుంబాలు తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు. వారి పిల్లల భవిష్యత్తు ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకొని కోచింగులు తీసుకొని పరీక్షలు రాస్తే చివరి నిమిషంలో పేపర్ లీకేజీ, కుంభకోణాలు జరిగి విద్యార్థుల భవిష్యత్తు అంతా అంధకారం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పత్రాలుబీహార్,గుజరాత్, హర్యానా రాష్ట్రాలలో లీక్ అయినయా అని ఆరోపణలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పేపర్ లీకేజీ జరిగిందన్నారు. పేపర్ లీకేజీ లో బిజెపి నాయకుల పాత్ర ఉందని ఆరోపణలు రోజురోజుకు పెరుగుతున్నాయి అన్నారు. బీహార్ పోలీసులు పరీక్ష పత్రాల లీకేజీ కి సంబంధించి 16 మందిని అరెస్టు చేశారని అన్నారు. పేపర్ లీకేజీ లో అవకతవకలు జరగనప్పుడు బీహార్ లో ఎందుకు 16 మందిని అరెస్టు చేశారో బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ పేపర్ లీకేజీ వెనక కోట్లాది రూపాయలు తారుమారు అయ్యాయని అన్నారు. గ్రేస్ మార్కులు ఉంటాయని ప్రభుత్వం ముందు చెప్పలేదని, మార్కులలో తేడాలు ఎందుకు ఉన్నాయని అడిగితే గ్రేస్ మార్కులు కలిపామని చెబుతున్నారని, ఎంట్రన్స్ టెస్టులలో ఎప్పుడు గ్రేస్ మార్కులు వినలేదు అన్నారు. పేపర్ లీకేజీ అవకతవకలపై కేంద్ర విద్యా శాఖ మంత్రి కానీ, దేశ ప్రధాని నరేందర్ మోడీ కానీ నేటికీ నోరు మెదపలేదని విమర్శించారు. ఏడవ విడత ఎన్నికల సందర్భంగానేను దేవదూతను అని దేశాన్ని రక్షించేందుకు దేవుడు నన్ను పంపించాడని చెప్పిన మోడీకి పేపర్ లీకేజీ తెలవకపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ప్రధాని దేవుడైతే ఆయన పాలనలోపరీక్ష పత్రాలు లీక్ ఎందుకు అయ్యాయని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నెట్ పరీక్ష లలో సైతం అవకతవకలు జరిగాయని వాటిని వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఏ రాష్ట్రం ఆ రాష్ట్రంలో పరీక్షలు నిర్వహిస్తుందని కానీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాల హక్కులను కాలు రాసే విధంగా వ్యవహరిస్తూ కేంద్రమే పరీక్షలు నిర్వహించడంసరైంది కాదని ఆరోపించారు. 3 00సీట్లు సాధిస్తామని గొప్పగా చెప్పిన నరేంద్ర మోడీ ప్రభుత్వం చావు తప్పి కన్ను లొట్టపోయినట్టుగా 240 సీట్లకే పరిమితం అయిందన్నారు. దేవుడు పేరుతో రాజకీయాలు చేసిన అయోధ్య తో పాటు అనేక ప్రాంతాలలో బిజెపి ఓడిపోయిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ పై స్పష్టమైన ప్రకటన చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. అంతకుముందు పార్టీ కార్యక్రమం( పోగ్రా0) అనే క్లాసును సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి. సోమయ్య బోధించారు. అనంతరంసిపిఎం పార్టీ జిల్లా కర్తవ్యాల రిపోర్ట్ ను సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రవేశపెట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ప్రిన్సిపల్ గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి రణపంగా కృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, చిన్నపంగా నరసయ్య, మండల కమిటీ సభ్యులు నెమ్మది లక్ష్మి, గుంజ వెంకటేశ్వర్లు, మడ్డి అంజిబాబు, గుర్రం గోపాల్ రెడ్డి, కొండమీది రాములు, నెమ్మాది వీరయ్య, ఇరుగు రమేష్, ధనియాకుల శ్రీను, గోపాల్ దాసు నాగయ్య, సిరిపంగి సోమన్న , బొమ్మిరెడ్డి గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకం పట్టాల్సిన చేతులతో పనిచేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహ సిబ్బందిపై చర్య తీసుకోవాలి



వాయిస్ టుడే ప్రతినిధి మే 21 హుస్నాబాద్ ప్రతినిధి: విద్యార్థు లకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన సిబ్బంది విద్యార్థులతో మట్టిపని చేపిస్తున్నారని బిజెపి గిరిజన మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు మోహన్ నాయక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని జిల్లెల్లగడ్డలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహ సిబ్బంది పేద విద్యార్థుల తోమట్టి పని చేపిస్తున్నారన్నారు ఎన్నో ఆశలతో వారి తల్లిదండ్రులు వారిని ఇలాంటి వసతి గృహంలో చేర్పిస్తే విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయులు పిల్లలతో ఇలాంటిపనులు చేయిస్తున్నారని మరియు ఒక పక్క తరగతులు జరుగుతున్న అవేవి పట్టించుకోకుండా వారికే సంబంధం లేదన్నట్టుగా పిల్లలతో మట్టి పని చేయిస్తున్నారు గతంలో కూడా ఈ వసతి గృహం లో పనిచేసే సిబ్బంది బియ్యం నిత్యాసర వస్తువులు దొంగిలించాలని ఆరోపణలు కూడా ఉన్నాయి ఇలాంటి పనులు చేపిస్తున్న సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మోహన్ నాయక్ డిమాండ్ చేశారు అదేవిధంగా ఇలాంటి వారి వలన ప్రభుత్వానికి మచ్చ వచ్చే విధంగా ఉంది కాబట్టి హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విద్యార్థులతో పని చేసిన సిబ్బంది వెంటనే విధుల నుంచి తొలగించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమం చేపడతారని భారతీయ జనతా పార్టీ గిరిజన నాయకులు మోహన్ నాయక్ డిమాండ్ చేశారు



## నిరంతర సామాజిక సేవకులు జర్నలిస్టులు

**జర్నలిస్టులకు రూ.10 లక్షల విలువగల ఇన్సూరెన్స్ పాలసీ.**

**ప్రెస్ క్లబ్ (జేఏసీ) అధ్యక్షులు వాసరి రవి**

రాయికల్, వాయిస్ టుడే: సమాజంలో ప్రజలకు నిరంతర సామాజిక సేవకులుగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని రాయికల్ మండల ప్రెస్ క్లబ్ (జేఏసీ) అధ్యక్షులు వాసరి రవి అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన వర్కింగ్ జర్నలిస్టులకు వ్యక్తిగత ఇన్సూరెన్స్ పాలసీ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో జర్నలిస్టులు వృత్తియే దైవంగా సమాజసేవ పరమావధిగా భావించి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.మహమ్మారి కరోనా కల్లోలంలోను,ప్రస్తుతం నవీన సమాజంలోనూ చాలీచాలని వేతనాలతో,నిరంతరం వృత్తి యే దైవంగా భావించి, ప్రమాదాలను సైతం లెక్కచేయకుండా తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్నారని,మన కుటుంబాలకు మనమే రక్షగా ఉండేందుకు ప్రమాద బీమా పాలసీలను తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన వ్యక్తిగత వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా రూ. 10 లక్షలు విలువగల పోస్టల్ పాలసీలను చేయగా,అట్టి పాలసీ కార్డులను స్థానిక సబ్ పోస్ట్ మాస్టర్ బి. రాజు,స్థానిక ప్రెస్ క్లబ్ నాయకుల సమక్షంలో వర్కింగ్ జర్నలిస్టులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,కోశాధికారి మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి,సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్,డాక్ సేవక్ ఉమా మహేష్,పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



**నీట్ లీకేజీ పై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని**

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ డిస్టిబొమ్మ దహనం

**సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి**

**పేపర్ లీకేజ్ పై నరేంద్ర మోడీ బాధ్యత వహించి దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి**

**నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రాజు**


షాద్ నగర్ /వాయిస్ టుడే /జూన్ 20: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో షాద్నగర్ అంబేద్కర్ చౌరస్తాలోనీట్ పరీక్షను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దాహనము చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ రాజు మండల నాయకులు శ్రీను నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైనటి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని ఆయన అన్నారు దేశ భవిష్యత్తుతో మోడీ చెలగాటం ఆడటం సరికాదన్నారు దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో చెలగాటం ఆడటం సరైన పద్ధతి కాదన్నారు బిజెపి అధికారంలో ఉన్నంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతాయని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే ఆట బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరు సరైన పద్ధతి కాదని దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాయల పకీరు మాటలు చెప్పుతూ పూట గడపాలని చూస్తూ ఉండడం సరికాదన్నారు ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఈశ్వర్ నాయక్ పద్మా రెడ్డి రాజశేఖర్ మహమ్మద్ బాబు భుజంగారెడ్డి శేఖర్ గౌడ్ సంతోష నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సెల్యూట్ తెలంగాణ అభినంద సభలో పాల్గొన్న వరంగల్ తూర్పు బిజెపి నాయకులు

వరంగల్ (వాయిస్ టుడే) జూన్ 20: భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ ప్రజల ఆశీస్సులతో కేంద్ర మంత్రులుగా బాధ్యత చేపట్టి మొదటిసారి తెలంగాణకు విచ్చేస్తున్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లకు "సెల్యూట్ తెలంగాణ" అభినందన సభ బిజెపి రాష్ట్ర కార్యాలయం నాంపల్లి వద్ద వారికి స్వాగతం పలకడానికి వెళ్ళిన వరంగల్ తూర్పు నాయకులు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జిలకర వీరస్వామి 35వ డివిజన్ కార్పొరేటర్ గా పోటీ చేసిన అభ్యర్థి ఇనుముల అజయ్ 39 వ ఎస్సీ మోర్చా డివిజన్ అధ్యక్షులు మాదాసు శ్యామ్ ఎస్సీ యువ మోర్చా అధ్యక్షులు కలవాల రాహుల్ తదితర నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## రీల్స్ మోజులో ఉరేసుకుని ప్రాణాలు కోల్పోయిన యువకుడు



వరంగల్ (వాయిస్ టుడే) జూన్ 20: నర్సంపేటలో కందకట్ల అజయ్(23) అనే యువకుడికి రీల్స్ చేసే అలవాటు ఉంది. ఉరి వేసుకుంటూ సెల్ ఫోన్లో వీడియో తీసుకోవాలి అనుకొని ఫ్రిజ్ మీద సెల్ ఫోన్ పెట్టి దూలానికి ఉరి వేసుకుంటున్న సమయంలో ఒక్కసారిగా మెడకు తాడు బిగుసుకుపోయింది. ఈ ఘటనలో అజయ్ మృతి చెందాడు. అయితే అజయ్ గతంలో కూడా "3" మూవీలో హీరో ధనుష్ మానసిక పరిస్థితిని అనుకరిస్తూ ప్రమాదకరమైన రీల్స్ చేశాడు.

## ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణీ



కోదాడ (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి పుట్టినరోజు వేడుకల సందర్భంగా గురువారం ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో ఉన్న అనాధ శరణాలయం లో వృద్ధులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుదీర్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి నీతి నిజాయితీగా అవినీతి మచ్చ లేకుండా నిస్వార్థంగా కోదాడ హుజూర్ నగర్ ప్రాంతానికి ప్రజలకు సేవ చేస్తూ ప్రజల గుండెల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చిరస్థాయిగా అభివృద్ధి ముద్ర వేస్తున్నారని రెండు నియోజకవర్గాల కు లక్షల కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడుపుతూ వారి జీవితాలను ప్రజాసేవకు అంకితం చేసి నిస్వార్థంగా పాలన చేస్తున్నారన్నారు. గడిచిన 10 సంవత్సరాల నుండి ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు తమ వంతుగా ప్రజలకు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంటే పంగు విజయ్, దున్న దినేష్, దున్న శ్రీకాంత్, విజయ్, దున్న శ్రీను, హైమద్, చారి, శ్రీను, గోపాల్, శ్రీను, రాజా, మహేష్, నాగరాజు,సతీష్ రియాజ్, మురళి, దేవ,భాను తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జానకి ధరావత్, ఐపీఎస్



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా, జూన్ .20: మహబూబ్ నగర్ జిల్లాలో పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు జానకి ధరావత్, ఐపీఎస్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా బాధ్యత చేపట్టిన జానకి ధరావత్, ఐపీఎస్, గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో హర్షవర్ధన్, ఐపీఎస్ నుండి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పనిచేయాలని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు పాటించని వేళన సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావని, శాంతి భద్రతలకు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవ ఆదేశాలు జారీ చేశారు విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యార్థులు చదువుల్లో రాణించాలి: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**గంట్లవెల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం**

షాద్ నగర్ /వాయిస్ టుడే /జూన్ 20: విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలని విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గంట్లవెల్లి గ్రామంలో గురువారం షాద్ నగర్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ శంకర్ రాథోడ్, జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ యాదమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నయ్య, తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలల కన్నా దీటుగా మంచి నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రభుత్వ బడులు పిల్లలను చేర్పితే పేదలకు ఎలాంటి కష్టాలు ఉండవని ఎలాంటి అప్పు సబ్బులు చేసి ఇబ్బందులు పడే కన్నా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన చదువును అందించాలని కోరారు. ఎంతో ప్రతిభగల ఉపాధ్యాయులు పాఠశాలలో ఉంటారని వారిచేత విద్యను ప్రభుత్వం అందిస్తుందని పిల్లల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా తమ పిల్లలు పాఠశాలలకు వచ్చే విధంగా చూడాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 21 జూన్ 2024



## బావిలో దూకి మహిళా ఆత్మహత్య

వాయిస్ టుడే ప్రతినిధి మే 21 హుస్నాబాద్ నియోజకవర్గం కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న ఘటన కోహెడమండలంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం,సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో బొల్లం స్వరూప 24 అనే మహిళ కుటుంబ కలహాల కారణంగా గురువారం ఉదయం బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది స్వరూప కు ఒక కుమారుడు ఉన్నాడు అయితే సమాచారం అందుకున్న కోహెడ ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు ఈ సంఘటనతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

## ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలి

### బోడుప్పల్ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప కురుమ



వాయిస్ టుడే న్యూస్, జూన్ 20 మేడిపల్లి : తెలంగాణ రాష్ట్ర విప్,ఆలేరు ఎమ్మెల్యే,బీసీ సామాజికవర్గానికి చెందిన బీర్ల అయిలయ్యకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని బోడుప్పల్ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప కురుమ డిమాండ్ చేశారు.గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..బీఆర్ఎస్ అసమర్థ పాలన కారణంగా 2014 నుంచి ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధిలో వెనకబడిందని మండిపడ్డారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన బీర్ల అయిలయ్యను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించేందుకు బీఆర్ఎస్ లోని బడా నేతలంతా ఏకమైనా..ప్రజలు ఆయనకు మద్దతుగా నిలిచారన్నారు. రాష్ట్రంలో 55 లక్షలకు పైగా జనాభా కలిగిన కురుమ సామాజిక వర్గానికి చెందినవాడన్నారు.1940లో కాంగ్రెస్ ను రాష్ట్రంలో మొదటిసారిగా కొల్లూరి మల్లప్ప కురుమ ప్రారంభించి అధ్యక్షుడిగా కొనసాగాడని, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ త్యాగాలను గుర్తించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ కురుమ సామాజిక వర్గంతో ముడిపడి ఉందని,అసెంబ్లి ఎన్నికల్లో గొల్లకురుమలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు.వారి ప్రతినిధిగా ఉన్న బీర్ల అయిలన్న కు మంత్రి వర్గంలో అధిష్టానం అవకాశం ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు.



## ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి..!

### పర్వతాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు పంపిణీ.

### మేయర్ జక్క వెంకట్ రెడ్డి..!

వాయిస్ టుడే న్యూస్, జూన్ 20 మేడిపల్లి : ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...విద్యార్థి దశలోనే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని ఉన్నత చదువులు చదువుకొని లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు.ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి దాతల సహకారంతో పాటు నగర పాలక సంస్థ ప్రత్యేక నిధులు కేటాయించి కిచెన్ షెడ్,ప్రహరీ గోడ, చిల్డ్రన్స్ ప్లే ఏరియా,మరుగుదొడ్లు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి అవసరమైతే విద్యా వాలంటీర్లను నియమించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోడిగే స్వాతి కృష్ణ గౌడ్, కొల్తూరి మహేష్, బచ్చ రాజు,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి,కో ఆప్షన్ జగదీశ్వర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండి సతీష్ గౌడ్,జావీద్ ఖాన్,యాసారం మహేష్, శ్రీనివాస్,కిరణ్ కుమార్, వెంకన్న, జోగి రెడ్డి, శంకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తుల పరిశీలన..!

### కార్పొరేటర్ - సింగిరెడ్డి పద్మా రెడ్డి

వాయిస్ టుడే న్యూస్, జూన్ 20 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలో భీంరెడ్డి నగర్ మరియు ఐ.ఐ.సి.టి మరియు వివిధ కాలనీ రోడ్ మరమ్మతులను పరిశీలిస్తున్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి.ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాలం కారణంగా త్వరతగతిన మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పబ్బు సత్యనారాయణ, కరుణాకర్, రాములు మరియు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



# నీట్, నెట్‌లను రద్దు చేయాలి

### - నీట్ స్కాం బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : నీట్ ఫలితాలలో వచ్చిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని, మెడికల్ పరీక్షలను నిర్వహించడానికి రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. నీట్ స్కాం వెలికి తీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ లో అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చే విధంగా ఎన్టిఏ నిర్వహించిన ఎగ్జామ్ ఉందని, దీనివలన వైద్య విద్య చదువుకోవాలని కలలు కన్న విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ స్కాం జరిగిందని ఒకవైపు చర్చ జరుగుతుండగానే పీజీ అర్హత పరీక్ష కోసం యుజిసి నిర్వహించిన నెట్ లో కూడా అనేక లోపాలు ఉండడం వలన నెట్ ను రద్దు వేశారని దీనివలన పీజీ ఎంట్రెన్స్ రాసిన విద్యార్థులు కూడా ఆందోళన గురవుతున్నారని అన్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగంపై కేంద్ర ప్రభుత్వం తన పెత్తనాన్ని కొనసాగించడం వలన ఇలాంటి అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుని కేంద్ర ప్రభుత్వం ఎన్టీఏ నెట్ సంస్థలు ప్రశ్నార్థకంగా మార్చాయని ఆయన విమర్శించారు. తక్షణమే సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని నీట్ స్కాం పై తగు విచారణ జరిపించాలని బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మెడికల్ పరీక్ష నిర్వహించడానికి రాష్ట్రాలకు అనుమతి ఇవ్వాలని ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగంపై కేంద్ర ప్రభుత్వం తన అజమాయిషీ ప్రదర్శించడం సరైనది కాదని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లిక్కీ బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్య రమేష్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కే సమ్మయ్య, టౌన్ కమిటీ సభ్యులు నందిపాటి రమేష్, నాయకులు నాజర్ రవి సతీష్ రామకోటమ్మ తదితరులు పాల్గొన్నారు

## విద్యా వ్యవస్థను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాధికారులు

### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల పవన్ కుమార్




వాయిస్ టుడే జూన్ 20( సిద్దిపేట జిల్లా ప్రతినిధి) : సిద్దిపేట జిల్లా తెలంగాణ నూతన ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా గాని విద్యాశాఖకు మంత్రిని నియమించని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల శక్తి గురించి అందరికీ తెలిసినదే కానీ రాష్ట్ర ప్రభుత్వం విద్యను విద్యార్థులకు పూర్తిగా దూరం చేసే స్థితిని తీసుకువస్తుంది ప్రైవేట్ కార్పొరేట్ శక్తుల యొక్క అధిక ఫీజుల వలన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల నుండి 25% పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించే విధులను ప్రభుత్వ వైఖరి వలన కనుమరుగైపోయే పరిస్థితి వచ్చింది,వెంటనే విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి. విద్యను అభ్యసించే పాఠశాలలో అక్రమంగా పుస్తకాలను మరియు యూనిఫామ్ లను అమ్ముతున్నప్పటికీ ఈ యొక్క అధికారులు మొద్దు నిద్ర విడవడం లేదు ప్రభుత్వ పాఠశాలలో సరియైన మధ్యాహ్న భోజనం లేక మౌలిక వసతులు లేక ముఖ్యంగా టీచింగ్ స్టాఫ్ లేక రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగైపోతున్నాయి వీటివల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు మెగా డీఎస్సీ ద్వారా 24000 పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలి అలాగే అటెండర్ మరియు స్వీవెంజర్లను నియమించాలి. ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు చేస్తున్న అధిక ఫీజులు కావచ్చు అక్రమ పుస్తకాలు మరియు యూనిఫార్మ్ అమ్ముట కావచ్చు వీటి అన్నిటిపై కఠిన చర్యలు అధికారులు ఈ వారం రోజుల్లో తీసుకోవాలి లేని పక్షాన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు మరియు రాస్తారోకలు లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హరీష్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యదర్శి పరశురాం,భాను, ఆనీష్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేయకూడదు

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ర్యాగట్ల చందు



వాయిస్ టుడే జూన్ 20( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట్ జిల్లా మిరుదొడ్డి మండలం ప్రస్తుతం నడుస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేయకూడదు ప్రైవేట్ పాఠశాలలో మంచి విద్యను అందించాలి బోధించేటువంటి టీచర్స్ కూడా మంచి అనుభవం కలిగిన వ్యక్తులు ఉండాలి. పిల్లలకు మంచి వాతావరణం కలిగిన పాఠశాలలు కలిగి ఉండాలి ఆడుకోవడానికి పాఠశాల ఆవరణంలో ఖాళీ ప్రదేశం ఉండాలి. విద్యా హక్కు చట్టం ప్రకారం అన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో 25% సీట్లను ఎస్సీ ఎస్టీ బీసీ అణగారిన వర్గాల పిల్లలకు కేటాయించాలి.



## పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హామీ ఎదీ?

### డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్

వాయిస్ టుడే జూన్ 20 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా గజ్వేల్ గత అక్టోబర్ మాసంలో జగదేవ్ పూర్ మండల్ తీగుల్ గ్రామంలో బతుకమ్మ చరువు మెట్లు శుభ్రం చేస్తున్న క్రమంలో కాలుజారి చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వ పరంగా అదుకుంటామని ఇచ్చిన హామీ ప్రభుత్వం మరిచిపోయిందని గురువారం నాడు ఆ కుటుంబాలను కలిసిన సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఈ సందర్భంగా పి శంకర్ మాట్లాడుతూ గత అక్టోబర్ మాసంలో అప్పుడున్న బి అర్ ఎస్ ప్రభుత్వం హరిష్ రావు అదేశాల మేరకు ఎఫ్ డి ఎస్ చైర్మన్ వంటేర్ ప్రతాప్ రెడ్డి మరణించిన యాదమ్మ,బారతమ్మ,బాబు కుటుంబాలకు ఇళ్ళు, పిల్లల చదువు ప్రభుత్వ పరంగా అన్ని విదాల అదుకుంటుమని ఇచ్చిన హామీ నిలబెట్టుకొవలన్నారు. అప్పుడు హామీ ఇచ్చిన నాయకులు ఇప్పటికి ఆ కుటుంబాల వైపు చూడటం లేదన్నారు.ప్రభుత్వం మారింది ఆ కుటబాలకు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అధికారులు గుర్తుచేసి ప్రభుత్వ పరంగా అదుకొని ఇళ్ళు,పిల్లల చదువు తక్షణమే చూడలన్నరు. ఈ కార్యక్రమం డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, రాష్ట్ర నాయకురాలు పులి కల్పన,బి ఎస్ పి నాయకులు కనక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి ఎన్నిక

### అధ్యక్షులు - గొడిశాల సోమయ్య..!

### ప్రధాన కార్యదర్శి - నాగభూషణం చారి..!

వాయిస్ టుడే న్యూస్, జూన్ 20 మేడిపల్లి : మేడిపల్లి మండలం ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ టీయూడబ్ల్యూజే (హెచ్ 143) మేడిపల్లి కార్యాలయంలో గురువారం నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గోశాల సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగభూషణ చారి, ఉపాధ్యక్షులుగా బండ నరసింహ, కోశాధికారిగా జిఎం కిషోర్, సంయుక్త కార్యదర్శి రాజపేట నవీన్, సహాయ కార్యదర్శి కూరెల్ల అరుణ్ కుమార్, సలహాదారులుగా మంద స్వామి దాస్, కార్యవర్గ సభ్యులుగా, బి. శ్రీధర్, రామబ్రహ్మం, ఎస్. రఘు, మల్లేశ్, ప్రకాష్, బుచ్చిరెడ్డి, కాంచన చారి, సభ్యులందరి ఆమోదం మేరకు ఎన్నుకోవడం జరిగింది.

## సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన సదస్సు



మందమర్రి జూన్ 20 (వాయిస్ టుడే) ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో తల సేమియా, సికిల్ సెల్ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉందని వ్యాధి రహిత రాష్ట్రంగా మార్చాలని మంచిర్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, ఎం.వి.టి.సి మేనేజర్ శంకర్ లు అన్నారు. గురువారం మందమర్రి సింగరేణి ఏరియాలోని వృత్తి శిక్షణ కేంద్రం (ఎం.వి.టి.సి) లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రపంచ సికిల్ సెల్ డే సందర్భంగా సింగరేణి కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, ఎం వి టి సి మేనేజర్ శంకర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్న పిల్లల నుండి పెండ్లి వయసు వచ్చినవారు పెళ్లికి ముందు హెచ్.బి.ఏ.టు అందరూ రక్త పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నర్సరీ నుండి పీజీ విద్యార్థుల వరకు సికిల్ సెల్ టెస్టులు నిర్వహించి ఐడి కార్డులను కూడా ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో ప్రసూతి మరణాలు అధికంగా సికిల్ సెల్ వ్యాధి వల్ల జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి వంద మందిలో ఐదుగురు తల సేమియా సికిల్ సెల్ వ్యాధి వాహకాలు ఉన్నారని తెలిపారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 12000 మంది జన్మిస్తున్నారని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఐదువేల మంది సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 500 మంది జిల్లాలో 200 నుండి 300 మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల సేమియా సికిల్ సెల్ వ్యాధి నివారించుటకు పెళ్లికి ముందు యువతి ,యువకులు హెచ్ బి ఏ టు రక్త పరీక్షలు చేసుకోవాలని కోరారు. మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో తల సేమియా సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్ష 500 రూపాయలు తీసుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. జిల్లా లోని సేవాసంస్థలు, విద్యాసంస్థలు ముందుకు వచ్చి వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించాలని తెలంగాణ వ్యాధి రహిత సమాజం స్థాపించడానికి ప్రతి ఒక్క సేవా సంస్థలు ముందుకు రావాలని అవగాహన సదస్సు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎం.వి.టి.సి మేనేజర్ శంకర్, ట్రైనింగ్ అధికారి అశోక్ కుమార్, రాజేశం,రఘువరన్, రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యుడు కాసర్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## సన్న కారు రైతులను లాభదాయక సాగు పద్ధతులపై ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 20): గురువారం రోజు ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సన్నకారు రైతులతో కొత్త తరహాలో వ్యవసాయం చేయించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచే దిశలో వ్యవసాయ విస్తరణ అధికారులు కృషి చేయాలని కోరారు. మునగ సాగు ద్వారా, మునగ కాయలు పండించి ఒక ఎకరంలో వరి సాగు కన్నా అధిక ఆదాయం సాధించవచ్చని,కామారెడ్డి జిల్లాలో నిరూపణ అయిందని, ప్రతి వ్యవసాయ అధికారి కనీసం ఒక రైతును ఆ దిశలో ప్రోత్సహించాలని ఆదేశించారు. మునగ సాగు ఒక ఎకరంలో చేపట్టి, వాటికి నీటి సరఫరాకై నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలని, మునగ చెట్లు నాటుటకు గుంటలు, నీటి కుంటలు తవ్వుటకు ఉపాధి హామీ పథకం కింద ప్రభుత్వం సాయం చేస్తుందని, మునగ చెట్లకు రక్షణగా చుట్టూ టేకు చెట్లు ఏర్పాటు చేసుకోవాలని, నీటి కుంటలలో అజోల్ల నాచు పెంపకం ద్వారా ఆదాయం పొందవచ్చని, అలాగే నీటి కుంటలలో కొర్రమీను పిల్లలను వేసి వాటి పెంపకం ద్వారా ఆదాయం పొందవచ్చని తెలిపారు. వరి సాగు రైతులకు అంతగా లాభదాయకం కాని పరిస్థితుల్లో ఆయిల్ ఫామ్ అంతర్ పంటగా వేసుకోవచ్చని, ఆయిల్ ఫామ్ మొక్కల మధ్య అరటి సాగు చేసుకోవచ్చని, తెలిపారు. తేనెటీగల పెంపకం చేపట్టడం ద్వారా రైతుల ఆదాయం రెట్టింపు చేసేలా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, జిల్లా మార్కెట్ అధికారి సునీత, జిల్లా విత్తన అభివృద్ధి సంస్థ అధికారి బిక్షం, ఏడిఏ రవికుమార్, ఏవో దీపక్, మండల వ్యవసాయ అధికారులు, మండల విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి అడిషనల్ కలెక్టర్ : బి రాహుల్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 20 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని కోనూర్, వెంకటాపూర్, సోనాపూర్, తాటిగూడ గ్రామపంచాయతీలలో నులి పురుగుల నివారణ దినోత్సవం జరుగు విధానాన్ని అడిషనల్ కలెక్టర్ బి రాహుల్ పరిశీలించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. పాఠశాలల్లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





# మూన్ లైట్ హోటల్ ప్రారంభోత్సవం

**ప్రారంభించిన మంత్రి సీతక్క..!**

**టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్..!**

వాయిస్ టుడే న్యూస్, జూన్ 20 ఘట్కేసర్ : పోచారం మున్సిపాలిటీలో యన్నంపేట్ లో మూన్ లైట్ హోటల్ ని తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క,టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్టమర్లకు నమ్మకంతో,నాణ్యమైన ఆహార పదార్థాలు అందించి వారి మన్ననలు పొందాలన్నారు.



## నూతనముగా నిర్మించే క్వార్టర్ల నిర్మాణాలను పరిశీలించిన డైరక్టర్ పా & ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 20) సింగరేణి అధికారుల ఉద్యోగుల నివాసం కొరకు రైటర్ బస్తి బర్మా క్యాంప్ నందు నూతనముగా నిర్మిస్తున్న క్వార్టర్ల నిర్మాణాలను గురు వారం న సింగరేణి డైరక్టర్ పా %డ% ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్ ఆకస్మికముగా పరిశీలించారు. ఈ సంధర్భముగా సింగరేణి డైరక్టర్ పా %డ% ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమం లో భాగముగా ఉద్యోగుల అధికారుల నివాసం కోసం రైటర్ బస్తి బర్మా క్యాంప్ లలో శిధిలావస్థలో ఉన్న పాత క్వార్టర్లను తొలగించి వాటి స్థానంలో అధునాతనముగా 195 క్వార్టర్లను నిర్మిస్తున్నామని అందులో ఎంఏ టైపు: 57, ఎంసి టైపు:96 ఎండి టైపు : 42 ఉన్నాయని తెలిపారు. అనంతరం ఎన్.వి.కే.శ్రీనివాస్ నిర్మాణం లో ఉన్న క్వార్టర్ల నిర్మాణాలను పరిశీలించి కంపనీ నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణముగా నిర్మాణాలను పూర్తి చేయాలని ఎలాంటి ప్రమాణాలు లోపించిన ఉపేక్షించేది లేదని ఈ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ ని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో ఎన్.వి.కే.శ్రీనివాస్ తో పాటు జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, డిజిఎం(సివిల్) పి.రాజ శేఖర్, కేపిసి ఇంజనీర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి మున్సిపల్ ఆఫీస్‌ను సందర్శించిన నూతన కలెక్టర్: కుమార్ దీపక్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 20 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కుమార్ దీపక్ ఐఏఎస్ గురువారం బెల్లంపల్లి మున్సిపాలిటీని సందర్శించడం జరిగింది. ప్రజాపాలన కౌంటర్లను పర్యవేక్షించి నూతనంగా నిర్మాణమైన వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను సందర్శించి మున్సిపల్ సెక్షన్ అధికారులతో సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ.. పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ జూన్ 20 వైస్ టుడే ప్రతినిధి ప్రతినిధి జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను అందించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...1 నుంచి 19 ఏళ్ల లోపు అందరూ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. నులి పురుగుల కారణంగా చిన్నారుల్లో ఎదుగుదల మందగిస్తుందని, వాటిని నివారించడానికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటయ్య, జీహెచ్ఎం అనిల్ గౌడ్, స్థానిక నేతలు గణేశ కుమార్, ఎ.రవి కుమార్, కావలి రాజేందర్, వైద్యులు డా.తిరుపతి, సిబ్బంది శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ కొరకు ఆల్బం డోజల్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 20 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని బ్రాంచ్ స్కూల్ లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బం డోజల్ మాత్రలు మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత విద్యార్థినిలకు వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత, డిప్యూటీ డిఎంహెచ్ఓ రవి కిరణ్, డాక్టర్ సుచరిత, డాక్టర్ సౌజన్య, ఆర్ బి హెచ్ కె టీమ్, ఏఎన్ఎం, ఆశాలు, బ్రాంచ్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు అందజేసిన మున్సిపల్ చైర్పర్సన్ దోరేపల్లి ,లక్ష్మి రవీందర్



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూన్.20: జడ్చర్ల:జాతీయ నులి పురుగుల నిర్మూలన సందర్భంగా గురువారం జడ్చర్ల మున్సిపల్ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ మరియు వార్డు 08 వ వార్డ్ లో ఉన్న ప్రాథమిక పాఠశాల లో మరియు అంగవాడి కేంద్రాలల్లో చిన్నారులకు నులి పురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది, మరియు పాఠ్య పుస్తకాలను, స్కూల్ విద్యార్థులకు దుస్తులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్, ఆశవర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## మఖ్తల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం...

### ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపు...

మక్తల్ జూన్ 20 వాయిస్ టుడే ప్రతినిధి మఖ్తల్ మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ పావని మల్లిఖార్జున్ అధ్యక్షతన జరిగిన పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే పాల్గొని కీలక సూచనలు చేశారు. వార్డులలో సీసీ రోడ్లు, డ్రైన్లు, వర్ష కాలం దృష్ట్యా పైప్ లైన్లు, మోటార్ రిపేర్లు , రానున్న వర్షాకాలంలో చెయ్యవలసిన పనులపై చర్చించారు. 43 ఏజండా అంశాలకు గాను అన్నీ అంశాలను తీర్మాణాలు ఆమోదించారని కమిషనర్ భోగేశ్వర్ తెలిపారు. శాసన సభ్యులు మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి కావాల్సిన చేయాలసిన పనుల పై తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. సమావేశంలో వైస్ చైర్ పర్సన్ అఖిల రాజశేఖరరెడ్డి, వార్డు కౌన్సిలర్ లు, కో ఆప్షన్ మెంబెర్స్, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి మొక్కల పట్టివేత



మందమర్రి జూన్ 20 (వాయిస్ టుడే) మందమర్రి పట్టణంలోని కేకే.5 ఫిల్టర్ బెడ్ ఏరియా కు చెందిన కస్తూరి లింగయ్య (50)తన ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు నమ్మదిగిన సమాచారం మేరకు పోలీసులు తనిఖీ చేయగా 13 గంజాయి మొక్కలు ఉన్నాయి. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి వాటిని స్వాధీన పరచుకొని నేరస్తునిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## శరణార్థుల దినోత్సవాన అన్నార్తులకు సాయి భోజన్

**బెల్లంపల్లి పట్టణంలోని పలుచోట్ల మధ్యాహ్నం అన్నదానం**

**అన్నార్తులు, అనాథలు, యాచకులకు భోజనం పంపిణీ**

**బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 20 2024 (వాయిస్ టుడే) :ప్రపంచ శరణార్థుల దినోత్సవం సందర్భంగా ట్రస్ట్ సహకారంతో గురువారం మధ్యాహ్నం సాయి భోజన్ అన్నదానం పంచినట్లు సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు చోట్ల యాచకులకు, మానసిక వికలాంగులకు, వృద్ధులకు, అనాథలకు, రోగులకు, పేదవారికి, అన్నార్తులకు అన్నదానం పంపిణీ చేశామని పేర్కొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం అని సేవా ట్రస్ట్ ద్వారా తెలియజేశారు. శరణార్థులు ఎక్కడున్నా వాళ్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఐక్యరాజ్యసమితి నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకొని తమ బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన పంపిణీ చేపట్టినట్లు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఏ దిక్కూ లేని వారు శరణార్థులుగా మిగిలిపోతున్నారని అలాంటి వారికి ఒక దిక్కుగా నిలవాల్సిన అవసరం బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, ట్రస్ట్ సభ్యులు, సేవకులు పాల్గొన్నారు.

## కొల్లూర్‌లో విద్యార్థులకు డి వార్నింగ్ మాత్రులు వేసిన ఆరోగ్య సిబ్బంది



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూన్ 20: నవాబు పెట్ మండలం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా నవాబు పేట్ మండలం కొల్లూరు ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు డి వార్మింగ్ మాత్రలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసులు ప్రాథమిక ఆరోగ్య కార్యకర్త పుష్పం పుష్పలత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య , హారిక ,సరిత మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై శాశ్వత పరిస్కారం చూపించాలని వినతిపత్రం



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 20 2024 (వాయిస్ టుడే) : గురువారం 2 వ వార్డు పరిధిలో గల కొత్త బస్టాండ్ లోంచి ప్రతి వర్షా కాలం వరద నీరు 2 వ వార్డు కాలనీలలోకి రావడం వలన కొన్ని సంవత్సరాలుగా కాలనీ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలో కూడా చాలా సార్లు ఈ సమస్య విన్నవించిన తాత్కాలిక పరిస్కారంమే తప్ప, శాశ్వత పరిస్కారం చేయడం లేదన్నారు. అంతే కాకుండా కొత్త బస్టాండ్ బస్సు మూలమలుపు దగ్గర చాలా ప్రమాదాలు జరుగుతున్నవి ప్రమాద నివారణ కొరకు తక్షణమే శాశ్వత పరిస్కారం చెయ్యాలని బెల్లంపల్లి బస్టాండ్ కు సంబంధించిన ఆసిఫాబాద్ డిపో మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.దినికి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే బెల్లంపల్లి బస్టాండ్ కి వచ్చి శాశ్వత పరిష్కారం కై కృషి చేస్తామని తెలుపడం జరిగిందన్నారు.



## షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

మందమర్రి జూన్ 20 (వాయిస్ టుడే) గత ప్రభుత్వ హయాంలో వివిధ శాఖల నిధులను ఇష్టానుసారంగా ఖర్చు చేయడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఖజానా ఖాళీ అయిందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం మందమర్రి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండలంలోని 58 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను వివేక్ వెంకటస్వామి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ , కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు ప్రజా పాలన అందిస్తూ నిధులను సమకూర్చే దిశగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. సింగరేణి సంస్థలో కొత్త గనులను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.




# ఆపిన ఆగని ఆర్టీసీ బస్సు

## ప్రజాపాలనలో ప్రయాణం ఎలా..?

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూన్ 20: రాజాపూర్ మండలం నుండి హైదరాబాద్ రహదారి పై ఉన్న బస్టాండ్ దగ్గర గంటల తరబడి బస్సు కోసం పడిగాపులు గాసున్న మహిళలు కాంగ్రెస్ గవర్నమెంట్ మహిళలకు ఉచిత ప్రయాణం బస్సు సౌకర్యం కనిపించిన మహిళలకు తీరని అవస్థలు పడుతున్నారు మహిళలు ఉచిత బస్సు ఉండడం వలన మహిళలకు బస్సులు సమయానికి ఆపక గమ్యం చేరుకోలేకపోతున్నామని మహిళలు చిన్నపిల్లలు చాలా ఇబ్బందుల గురవుతున్నారు ప్రజా పాలన కాదు ఇది దొరల పాలన అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జడ్చర్ల, రాజాపూర్, బాల్ నగర్, ప్రాంతాల నుండి హైదరాబాదు వెళ్లే వారికి గంటల తరబడి బస్సు కోసం వెయిటింగ్ చేయాల్సిన అవసరం వస్తుంది గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు టికెట్ ప్రయాణమైన కాస్త మంచి ఉండేది ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉచిత బస్సు అయినా కూడా సమయానికి అందలేకపోతున్నా ఇది అంతటికి కారణం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉన్నందువలన ఆర్టిసి బస్సుల్లో ప్రయాణం మహిళలు తీరని అవస్థలు పడుతున్నామని ప్రయాణిస్తున్న ప్రజలు తెలుపుతున్నారు ప్రజాపాలన కాదు ప్రజలను ప్రాణాలతో చెలగాటమాడుతున్న పాలన అని మహిళలు ఇబ్బందుల పాలవుతున్నారు ఇవన్నీటికీ కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని మహిళలు తీరు రకాలుగా మాట్లాడుతున్నారు



# జాతీయ నులి పురుగుల కార్యక్రమం

## పిల్లలందరూ ఆరోగ్యమంతంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 20) గురువారం న జాతీయ నులిపురుగుల కార్యక్రమం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ పాల్వంచ నందు నిర్వహించబడినది, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జితేష్ వి .పాటిల్ భద్రాద్రి, కొత్తగూడెం , ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ పిల్లలందరూ ఆరోగ్యం విద్య మీద శ్రద్ధ వహించాలని ప్రతి ఒక్కరూ శుభ్రత ,పరిశుభ్రతను పాటించాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని ,తెలియజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా కె. చంద్రశేఖర్ జెడ్పీ చైర్మన్ ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరూ చదువుకొని దేశం కొరకు పాటుపడాలని తెలియజేశారు ,ఈరోజు 200 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు, ఈ కార్యక్రమంలో వి. విజేత ,పి. దుర్గా , జె .దుర్గ , ఎన్.క్రాంతి బి. నాగేశ్వరరావు పాల్గొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ తరపున ఇంచార్జి డి.ఎం. అండ్ హెచ్ .ఓ .డాక్టర్. ఎల్. భాస్కర్ డిప్యూటీ డి.ఎం. అండ్ .హెచ్ .ఓ .డాక్టర్ సుకృత ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ మధువరన్ , డాక్టర్ బాలాజీ సి. హెచ్. ఓ. నాగభూషణం డిప్యూటీ డెమో, ఎం.డి .ఫయాజ్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

# గొల్లపల్లి బస్టాండ్ లో ఘోర రోడ్డు ప్రమాదం..

## బైక్ ను ఢీ కొట్టిన కంటేనార్..

## యువకుడి దుర్మరణం గొల్లపల్లిలో విషాదం..



వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డి పేట మండలంలోని గొల్లపల్లి బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన బీడీ టేకేదర్ ఊరడి మహేష్ అనే యువకుడు దుర్మరణం చెందాడు. సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి అయిన గొల్లపల్లి బస్టాండ్ చౌరస్తా రక్త సిక్తం అయింది. బీడీ టేకేదర్ అయిన మహేష్ తన బైక్ పై గొల్లపల్లి గ్రామంలోని ఇంటికి వెళ్లే క్రమంలో గొల్లపల్లి చౌరస్తా వద్ద నున్న డివైడర్ దాటి గ్రామంలోకి వెళ్ళు తుండగా భారీ కంటేనర్ మహేష్ బైక్ ను డీ కొట్టింది. బైక్ పై ఉన్న మహేష్ కంటేనర్ క్రింద పడటంతో మహేష్ తలపై నుండి కంటేనర్ టైర్లు వెళ్లడంతో మహేష్ తల పగిలి మెదడు చిట్లి పోయింది. ఈ ప్రమాదంలో మహేష్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ప్రమాద సమాచారము తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతునికి భార్య లావణ్య, ఇద్దరు పిల్లలు (కూతురు, కుమారుడు) ఉన్నారు. సంఘటన స్థలానికి మృతుని భార్య కుటుంబ సభ్యులు చేరుకొని బోరుణ విలపిస్తున్నారు, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి,దీంతో గొల్లపల్లి బస్టాండ్ వద్ద ట్రాఫిక్ స్థంభించింది. ప్రమాద సమాచారం తెలుసుకున్న ఎల్లారెడ్డి పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, ఎస్ ఐ రమాకాంత్, ఏ ఎస్ ఐ కిషన్ రావులు పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ఇబ్బందులు కలుగ కుండా చర్యలు చేపట్టారు. ప్రమాద సంఘటనకు సంభందించిన వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమయిన కంటేనర్ ను స్వాధీనం చేసుకొని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అన్ని ఏరియాల పర్సనల్, సివిల్, వర్క్ షాప్ ఎస్టేట్స్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

## సమీక్ష నిర్వహించిన ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కే.శ్రీనివాస రావు



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్20) గురువారమున సింగరేణి లో క్వార్టర్స్ యొక్క వివరాలను క్వార్టర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఎస్ ఏ పీ నందు పొందు పరిచే విధానం పై అవగాహన కల్పించటానికి ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కే.శ్రీనివాస రావు, ఈఆర్పి , కార్పొరేట్ ఎస్టేట్స్ సివిల్ డిపార్ట్మెంట్ సిబ్బంది అన్ని ఏరియాల పర్సనల్, సివిల్, వర్క్ షాప్ ఎస్టేట్స్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు.

ఈ సంధర్భముగా ఏజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కే.శ్రీనివాస రావు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తముగా అన్ని ఏరియా ల వారు సమర్పించిన క్వార్టర్స్ వివరాలను క్వార్టర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(ఎస్ఏపి) నందు ఉన్న పొందుపరచటం జరిగినధి అని, ఈ క్వార్టర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(ఎస్ఏపి) నందు ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు స్థితి గతులు, ఖాళీగా నిరుపయోగం లో గల క్వార్టర్స్ వివరాలు మాత్రమే కాకుండా క్వార్టర్ కేటాయింపు నుండి క్వార్టర్ల మరమ్మతులు, క్వార్టర్ ఖాళీ చేసే వరకు గల ప్రక్రియ ను సులభతరం చేయుటకు, క్వార్టర్ ఖాళీ చేసిన వెంటనే హెచ్ఆర్ఏ ఇవ్వటానికి, దాని ద్వారా ఉద్యోగులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ఉంటుంది అని ఇకపై క్వార్టర్స్ కు సమబందించిన అన్ని విషయాలను ఈ నూతన క్వార్టర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(ఎస్ఏపి) ద్వారా మాత్రమే చేయాలని తెలిపారు. అనంతరం ప్రాజెక్ట్ మేనేజర్(ఈఆర్పి) హర ప్రసాద్ మరియు వారి టీం ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎస్ ఏ పి) వినియోగం గురించి ఉపయోగాల గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల పర్సనల్, సివిల్, వర్క్ షాప్ ఎస్టేట్స్ డిపార్ట్మెంట్ అధికారులకు వివరించారు. ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎస్ ఏ పి) వినియోగం పై ఏరియా అధికారులు అడిగిన సందేహాలను ఈఆర్పి టిమ్ వారు నివృత్తి చేశారు. ఈ యొక్క వీడియో కాన్ఫరెన్స్ నందు ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, పిఎం(ఈఆర్పి) హర ప్రసాద్ , డిజిఎం(ఎస్టేట్స్) ఎస్.వెంకటా చారి, ఎస్టేట్స్ మేనేజర్ టి.హీర్య, డివై.పిఎం లు వి.అనిల్, కే.ప్రవీణ్, కే.శివ కుమార్, జికే.కిరణ్ కుమార్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ ఉష శ్రీ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# మృతి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడి కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియ ప్రకటించాలి

## గ్రామపంచాయతీ ,ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల డిమాండ్

వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్మికుడిగా పనిచేస్తున్న గసిగంటి పోచయ్య గురువారం ప్రమాదవశాత్తు ట్రాక్టరు పై నుంచి పడి మృతి చెందాడు. అయితే మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరఫున 10 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలని సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గ్రామపంచాయతీ %ఁ% ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లాలోని పలువురు గ్రామపంచాయతీ కార్మికులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# 'జీతాలు వెనక్కి తీసుకునే కాలేజీలపై చర్యలు తీసుకోవాలి'

హైదరాబాద్, జూన్ 20: రాష్ట్రంలోని సాంకేతిక కళాశాలల్లో, ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల్లో వేతనాలు వేసి తిరిగి తీసుకుంటున్నారని, అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని టీఎస్టీసీఈఏ అధ్యక్షుడు అయినేని సంతోష్కుమార్ ఉన్నత విద్యాశాఖకు విజ్ఞప్తి చేశారు. కొన్ని ప్రైవేట్ కాలేజీల్లో లక్షల కొద్ది రూపాయలు ఖాతాలో జమ చేసి తిరిగి తీసుకుంటున్నారని, కొన్ని అసలు జీతాలే సక్రమంగా ఇవ్వటం లేదని వాపోయారు. ఆ కాలేజీలకు జేఎన్టీయూహెచ్ఏ అఫిలియేషన్ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. వీటిపై చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యాశాఖను కోరారు.

# పెండింగ్ డీఏలను విడుదల చేయాలి: టీఎన్జీవోస్



హైదరాబాద్, జూన్ 20: పెండింగ్ డీఏలను విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్, కోదండరాంను టీఎన్జీవోస్ కోరారు. నేడు జరిగే మంత్రివర్గ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు డీఏ బకాయిలు చెల్లించే నిర్ణయం తీసుకోవాలని టీఎన్జీవో ప్రతినిధులు వారిని కలిసి తీర్మాన ప్రతిని వారికి అందజేశారు. తమ విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించారని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేని (ముజీబ్) పేర్కొన్నారు.

# నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలి

## దీనిపై సమగ్ర విచారణ జరిపించాలి

## సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్రెడ్డి

యాదగిరిగుట్ట, జూన్ 20 : నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం నిర్వహించిన దళిత హక్కుల పోరాట సమితి రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హర్యానలో ఒకే పరీక్షా కేంద్రంలో ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులు, బీహార్లో రూ.30 లక్షలకు ప్రశ్నపత్రం అమ్ముకుంటున్నట్టు బయటపడిందని అన్నారు. నీట్ పరీక్ష అవినీతిమయంగా మారిందని విమర్శించారు. విద్యార్థుల ఆందోళనకు సీపీఐ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సూచించారు. రూ.7లక్షల కోట్ల అప్పు ఉన్నదని, ప్రాజెక్టులు, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు చర్చపైనే ప్రభుత్వం దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల అమలుపై సీఎం రేవంత్రెడ్డి దృష్టి పెట్టాలని హితవు పలికారు. ప్రజాపాలనలో 1.05 కోట్ల దరఖాస్తులు వచ్చాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. 2 లక్షల రుణమాఫీ హామీని వెంటనే నెరవేర్చాలని, అవినీతి రహిత పాలన అందించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగాలని కోరారు. సాగు చేసే భూములకు రైతుబంధు వర్తింపజేయాలని, రైతుబంధు పరిమితిపై అందరి సలహాలు తీసుకోవాలని సూచించారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ స్కూళ్లను వెంటనే మూసివేయాలి

వాయిస్ టుడే ప్రతినిధి మే 21 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని కార్పొరేట్ స్కూళ్లలో నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న పుస్తకాలను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సీజ్ చేయడం జరిగింది వివరాల్లోకి వెళ్తే హుస్నాబాద్ పట్టణంలోని మాంటిసోరి మరియు శ్రీ చైతన్య స్కూల్ లో నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న సమాచారం అందుకున్న విద్యార్థి సంఘాలు డివైఎఫ్ఐ మరియు ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అక్కడికి చేరుకున్న మండల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా అమ్ముతున్నారని అధిక రేట్లకు పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నారని ప్రభుత్వ పాఠ్యపుస్తకాల సిరీస్ కాకుండా శ్రీ చైతన్య స్కూల్ మాంటిసోరి స్కూల్ పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న స్టోర్ ను సీజ్ చేశారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివరాజ్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ మాంటిస్సోరి స్కూల్లో ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్న ఆయా స్కూళ్లను తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా వ్యాపారమే ధ్యేయంగా ప్రైవేట్ స్కూల్ యజమాన్యాలు విద్యా సంవత్సరం ప్రారంభంలో టై బెల్టు స్కూల్ యూనిఫామ్ లు మరి ఎక్కడా దొరకని పాఠ్యపుస్తకాలను స్కూలు యజమాన్యాలు స్వతహాగా ముద్రించి ఆయా




స్కూల్లో అమ్ముతున్నారు ప్రభుత్వం నియమించిన సిరీస్ లను మాత్రమే అమ్మవాల్సి ఉండగా ఆ నిబంధనలు ఏవి పట్టించుకోకుండా విద్యను వ్యాపారంగా మార్చేశారని విమర్శించారు 1, వ తరగతి పుస్తకాలు 3000 రూపాయలకు అమ్ముతున్నారు అడ్మిషన్ల ఫీజుల పేరుతో ఒక విద్యార్థినుండి 2000 నుంచి 5000 వరకు వసూలు చేస్తున్నారు ఆయా స్కూళ్లలో సరైన ఆట స్థలాలు ఫైర్ కు సంబంధించిన ఫైర్ పర్మిషన్లు మరియు వాహనాలకు సంబంధించిన ఫిట్నెస్ లు మరియు వాహనాలలో సీట్ల

పరిమితికి మించిన విద్యార్థులను తీసుకెళ్తున్నారని అంతేకాకుండా స్కూల్ లలో సరియైన ఉపాధ్యాయులను నియమించకుండా అర్హత లేని ఉపాధ్యాయులు నియమిస్తున్నారని స్కూళ్లలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న స్కూళ్లను వెంటనే మూసివేయాలని ప్రభుత్వ జీవోలను 1,42, లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు విద్యాశాఖ అధికారులు విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ స్కూళ్ల పైన తనిఖీలు చేయకుండా ప్రైవేట్ పాఠశాలలకు తొత్తులుగా మారారని విమర్శించారు తక్షణమే అధికారులు స్కూల్లో తనిఖీలు చేయాలని లేనిపక్షంలో %ణ్ఖీ×, ంటఱ%, సంఘాలు స్కూల్ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవీందర్ సంపత్ సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు